



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం, మే 25, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## ఆవిర్భావ వేడుకలకు

# ఈసీ అనుమతి



**సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు**

**పండుగను తలపించేలా ఏర్పాట్లు**

**అధికారులతో సమీక్షలో సీఎస్ శాంతికుమారి**

హైదరాబాద్: జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలను నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అనుమతిచ్చిన నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేయాలని సీఎస్ శాంతికుమారి అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించనున్న ఈ వేడుకల కోసం చేపట్టాల్సిన చర్యలపై శుక్రవారం ఆమె సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఇందులో డీజీపీ రవి గుప్తాతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్‌సిన్హా, సీనియర్ ఐఏఎస్ అధికారులు బి.వెంకటేశం, జితేందర్, క్రిస్టినా జోంగ్తు, వాటర్‌బోర్డు ఎండీ సుదర్శన్‌రెడ్డి, టీజీపీడీసీఎల్ ఎండీ ముషారఫ్, సీడీఎంఏ దివ్య, సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ఎం.హనుమంతరావు తదితర అధికారులు పాల్గొన్నారు. శాంతికుమారి మాట్లాడుతూ ఆవిర్భావ వేడుకల సందర్భంగా వీఐపీలు ప్రయాణించే మార్గాల్లో తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, ట్రా ఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేసి పార్కింగ్ స్థలాలను కేటాయించాలని పోలీసు శాఖకు సూచించారు. ప్రజలకు ఎండ తగలకుండా బారికేడింగ్‌తో పాటు నీడ కోసం షామియానాలను ఏర్పాటు చేసే బాధ్యతలను ఆర్‌అండ్‌బీ శాఖకు అప్పగించారు. సభా ప్రాంగణ ప్రాంతాల్లో పారిశు ధ్య పనుల నిర్వహణతో పాటు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా రంగురంగుల జెండాలను అలంకరించాలని జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా

(మిగతా 2వ పేజీలో)



# మేడిగడ్డ కింద అగాధం!

**దాని నుంచి దిగువకు వెళ్తున్న నీటి ఊటలు**

**బ్యారేజీ పునాదుల కింద భారీగా ఇసుక కొట్టుకుపోయినట్టు గుర్తింపు**

**ఎక్కడి నుంచి ఎక్కడి వరకు బొరియ ఏర్పడిందనే దానిపై అస్పష్టత**

**జియోఫిజికల్ పరీక్షలు చేస్తే బయటపడే అవకాశం**

**బ్యారేజీ వద్ద కొనసాగుతున్న అత్యవసర మరమ్మతులు**

**దిగువన సీసీ బ్లాక్‌లకు రిపేర్లు.. ఇసుక మేటల తొలగింపు**

**ఏడో బ్లాకులోని 20వ పియర్ ముందు బయటపడిన గొయ్యి**

హైదరాబాద్/ కాళేశ్వరం: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ (లక్ష్మి) బ్యారేజీ దిగువన అగాధం బయటపడింది. కుంగిపోయిన ఏడో బ్లాకులోని 20వ పియర్ ముందు భాగంలో గురువారం పెద్ద గొయ్యి ఏర్పడింది. అది బొరియలా బ్యారేజీ కింది వరకు ఉన్నట్టు కనిపి స్తోంది. ఈ గొయ్యి నుంచి నీటి ఊట ఏర్పడి దిగువకు ప్రవహిస్తోంది. గతంలో వరదల సందర్భంగా బ్యారేజీ పునాదుల కింది నుంచి ఇసుక కొట్టుకుపోయి.. ఒక చివరి నుంచి మరో చివరి వరకు సొరంగంలా అగా ధం ఏర్పడి ఉంటుం దని అధికారులు ఇప్పటికే అంచనా వేశారు. దానికి సంబంధించి గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ (జీపీఆర్), ఎలక్ట్రో రెసిస్టివిటీ టోమోగ్రఫీ(ఈఆర్టీ) పరీక్షలు చేశారు. వాటి ఆధారంగా బ్యారేజీ కింద 12 వేల క్యూబిక్ మీటర్ల నుంచి 15 వేల క్యూబిక్ మీటర్ల పరిమాణంలో అగాధం ఉండి ఉంటుందనే భావనకు వచ్చారు. ప్రస్తుతం ఏర్పడిన గొయ్యి దానికి సంబంధించినదేనని చెప్తున్నారు.

**అగాధంతోనే బ్యారేజీ కుంగిపోయి..**

గతేడాది అక్టోబర్ 21న భారీ శబ్దంతో మేడిగడ్డ బ్యారేజీలోని 7వ బ్లాక్‌లోని 19, 20, 21 పియర్‌లు కుంగిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నిపుణుల కమి టీని ఏర్పాటు

(మిగతా 2వ పేజీలో)



**నేను జైలు నుంచి పోటీ చేస్తే 70 స్థానాలకు 70 గెలుచుకుంటాం**

::: అరవింద్ కేజ్రీవాల్

2లో

## భూవివాదం కేసులో ప్రభుత్వానికి నోటీసులు

**మల్లారెడ్డి పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు హైకోర్టు ఆదేశం**



హైదరాబాద్, మే 24 : రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం జీడిమెట్లలోని 82, 83 సర్వే నంబర్లల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కుటుంబసభ్యులు, ఇతరులకు మధ్య తలెత్తిన భూవివాదంపై కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. తాము కొనుగోలు చేసిన ఆ భూముల్లో జోక్యం చేసుకోకుండా పేట్‌బషీరాబాద్ ఏసీపీ, డీసీపీ, ఇన్‌స్పెక్టర్‌తోపాటు కుత్బుల్లాపూ ర్ ఎమ్మార్వోను ఆదేశించాలని కోరు తూ మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్‌రెడ్డి, కుమారుడు మహేందర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ అనిల్ కుమార్ గురువారం విచారణ చేపట్టారు. జీడిమెట్లలోని 2.14 ఎకరాల భూమిని పిటిషనర్లు, వారి కుటుంబసభ్యులు 2011లో కొనుగోలు చేసి లీజుకు ఇచ్చినట్టు వారి తరఫు న్యాయవాది చెప్పారు.



2లో

**తుల౦ బంగారం కాదు కదా.. తులం ఇనుము కూడా ఇవ్వరు..**

::: రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్



2లో

**శ్రీధర్ రెడ్డి హత్యను రాజకీయంగా వాడుకోవడానికే నాపై నిందలు: మంత్రి జూపల్లి**

అందుకే తనపై కోపంతో అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం



2లో

**తెలంగాణలో పాలిసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల**

**విపక్ష నేతలు నాకేమీ శత్రువులు కాదు: మోదీ**



2లో

**ఎరువులు, విత్తనాల సరఫరాలో సమస్య రావొద్దు**

అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు

విత్తన కంపెనీల గతేడాది బకాయిలను తీరుస్తామని వెల్లడి



2లో

# మేడిగడ్డ కింద అగాధం!

చేసింది. బ్యారేజీని పరిశీలించిన కమిటీ.. 2019 వరదల సమయంలోనే బ్యారేజీలో సమస్యలు తలెత్తాయని.. మరమ్మతులు నిర్వహించకపోవడంతో పరిస్థితి దిగజారిందని తమ మధ్యంతర నివేదికలో పేర్కొంది. 2019 జూన్‌లోనే సమస్య ఏర్పడినా, బ్యారేజీలో పూర్తి నీటి నిల్వను కొనసాగించారని.. ఈ క్రమంలో బ్యారేజీపై ఒత్తిడి పెరిగి పునాదుల కింద నుంచి ఇసుక కొట్టుకుపోయిందని తెలిపింది. బ్యారేజీకి సంబంధించి జియోఫిజికల్, జియోటెక్నికల్ పరీక్షలు చేయించాలని సూచించింది. పలు రకాల పరీక్షలు చేసిన నిపుణులు.. బ్యారేజీ కింద ఇసుక కొట్టుకుపోయి భారీ అగాధం ఏర్పడి ఉంటుందని అంచనా వేశారు. తాజాగా బ్యారేజీ దిగువన గొయ్యి ఏర్పడటం దీన్ని ధ్రువపరుస్తోందని అంటున్నారు. పూర్తిస్థాయిలో పరీక్షలు చేస్తే.. ఈ అగాధం ఏమేర ఉందనేదానిపై స్పష్టత వస్తుందని అధికారులు చెప్తున్నారు.

**మొరాయించిన గేట్లు ఎత్తే క్రమంలో..**

గత ఏడాది అక్టోబర్ 21న ఏడో బ్లాకు కుంగిన వెంటనే బ్యారేజీలోని 85 గేట్లకుగాను 77 గేట్లను ఎత్తి నీటిని వదిలేశారు. కుంగిన బ్లాకులోని 15వ నంబర్ నుంచి 22వ నంబర్ వరకు గేట్లు మొరాయించాయి. వాటిని అలాగే వదిలేశారు. వానాకాలం వస్తుండటంతో నీటి ప్రవాహం మొత్తంగా కిందికి వెళ్లేలా.. అన్ని గేట్లను ఎత్తి ఉంచాలని ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ



ఇటీవలి నివేదికలో పేర్కొంది. కుంగిన, పగుళ్లు ఏర్పడిన పియర్ల మధ్య ఉన్న గేట్లను కూడా జాగ్రత్తగా పైకి ఎత్తాలని సూచించింది. దీంతో ఈ నెల 15న 15వ గేటును ఎత్తారు. గురువారం 16వ నంబర్ గేటును ఎత్తడానికి ప్రయత్నించగా.. బ్యారే జీ కింది నుంచి భారీ శబ్దాలు, ప్రకంపనలు వచ్చా యి. దాంతో గేట్లు ఎత్తే ప్రయత్నాలను నిలిపేశారు.



## చింతపల్లి మండలంలో రైతులకు పత్తివిత్తనాల కొనుగోళ్లపై అవగాహన

### చింతపల్లి మండలంలో పలు గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారుల పర్యటన

చింతపల్లి, వార్తమిర్రర్ మే 24 : పత్తి విత్తనాల కొనుగోళ్ల విషయంలో రైతులు పాటించవలసిన జాగ్రత్తలపై మండల వ్యవసాయ అధికారి శ్రవణ కుమారి ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాలలో పత్తి రైతులకు పత్తి విత్తనాల కొనుగోళ్ల విషయంలో అవగాహన కల్పించడం జరిగింది. చింతపల్లి,జరుపుల తండ,తీదేడు,కుర్మేడు,గొల్లపల్లి,కొక్కిరాల గౌరారం, మాన్సింగ్ తండ, బొత్య తండ వింజమూరు రెవెన్యూ పరిధిలోని రాయినిగూడెం తదితర గ్రామాలలో పత్తి రైతులకు అవగాహన సమావేశ కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి ఏ.నరసింహ్మా మాట్లాడుతూ పత్తి విత్తనాలను మార్కెట్లో ప్యాకింగ్ లేకుండా విడిగా అంటే లూజు విత్తనాలు గడువు ముగిసిన విత్తనాలను రైతులు కొనుగోలు చేయవద్దన్నారు.రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ నుండి ప్యాకింగ్ చేయబడిన,లేబుల్ కలిగిన పత్తి విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. పత్తి విత్తనాలను డీలర్ వద్ద నుండి రైతు కొనుగోలు చేసేటప్పుడు దానికి సంబంధించిన బిల్లు రసీదు తప్పకుండా తీసుకొని భద్రపరుచుకోవాలి. రైతు డీలర్ వద్ద నుండి తీసుకున్న బిల్లును విత్తనాల ప్యాకెట్లను పంట కాలం ముగిసే వరకు రైతులు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని, సబ్సిడీతో జిలుగ, జనుము విత్తనాలు మండలంలోని రైతులకు 2024 వానాకాలం పంటల సాగుకు అవసరమైన పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు సబ్సిడీపై అందించేందుకు అందుబాటులో ఉన్నాయన్నారు జిలుగ విత్తనాలు 30 కేజీలు బస్తాకు 270 రూపాయలు ఉండగా ప్రభుత్వం 1674 సబ్సిడీ ఇచ్చి 1116 రూపాయలకు జను విత్తనాల 40 కేజీల బస్తాకు 3630 రూపాయలు ఉండగా 2172 రూపాయల సబ్సిడీ ఇచ్చి 1448 రూపాయలకు రైతులకు అందజేస్తున్నట్టు తెలిపారు విత్తనాలు అవసరమైన రైతులు పట్టాదారు పాసు బుక్కు ఆధార్ కార్డు జిరాక్స్ తో చింతపల్లి పిఎసిఎస్ కార్యాలయం గ్రామంలోని రైతు వేదికలోని ఏఈఓ లను సంప్రదించాలని కోరారు. అదేవిధంగా దేవరకొండ ఏ డి ఏ అధికారి శ్రీలక్ష్మి మాట్లాడుతూ నకిలీ విత్తనాల గురించి రైతులకు అవగాహన కల్పించి,ప్యాకెట్ లో ఉన్న విత్తనాలు సర్టిఫైడ్ డీలర్స్ దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా బిల్లు రిసిప్ట్ తీసుకోవాలని సూచించారు. పత్తి పంటలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులు ఎరువుల వాడకం కలుపు మందుల గురించి వివరించారు. కురుమేడులోని కొన్ని ఫర్టిలైజర్ షాపులను సందర్శించి సీటు ఇన్స్పెక్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మౌనిక, మాధురి, అరుణ, ఎస్ మధు, రైతులు వెంకటయ్య, మహేష్, శంకర్ మొదలగువారు పాల్గొన్నారు.

## ఆవిర్భావ వేడుకలకు ఈసీ అనుమతి

కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను, నిరంతరాయంగా విద్యు త్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను సీఎస్ ఆదేశించారు. సీఎం రేవంత్‌గన్‌పార్క్‌ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి పరేడ్‌గ్రౌండ్‌కు చేరుకుంటారని, ఇందుకు ఏర్పాట్లు చేయాలన్నారు.

## తెలంగాణలో పాలిసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

తెలంగాణలో పాలిసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. రెండు విడతల్లో కౌన్సెలింగ్ వుంటుంది. జూన్ 20న పాలిసెట్ కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది. జూన్ 22న తొలి విడత వెబ్ ఆప్షన్లు, జూన్ 30న మొదటి విడత సీట్ల కేటాయింపు ఉండనుంది. జులై 7న రెండో విడత కౌన్సెలింగ్ ప్రారంభమవుతుంది. జులై 9న రెండో విడత వెబ్ ఆప్షన్లు, జులై 13న రెండో విడత సీట్ల కేటాయింపు వుంటాయి. ఇంటర్నల్ స్లైడింగ్‌ని కన్వీనర్ ద్వారా చేపట్టాలని నిర్ణయించారు. జులై 21 నుంచి ఇంటర్నల్ స్లైడింగ్‌కి అవకాశమిచ్చారు. జులై 24న సీట్లను కేటాయించి... జులై 23న స్పాట్ అడ్మిషన్ మార్గదర్శకాలను విడుదల చేస్తారు. ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ షెడ్యూల్ కూడా విడుదలైంది. జూన్ 27 నుంచి ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ మొదలవుతుంది.



## తులం బంగారం కాదు కదా.. తులం ఇనుము కూడా ఇవ్వరు..

### రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

కాంగ్రెస్ ఎన్నికల హామీల్లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి తులం బంగారం కాదు కదా.. తులం ఇనుము కూడా ఇవ్వరని బీఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. గడిచిన ఆరు నెలల్లో లక్షన్నర పెండ్లిలు జరిగాయని, ఆడ బిడ్డలకు రేవంత్ రెడ్డి లక్షన్నర తులాల బంగారం బాకీ ఉన్నారని చెప్పారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్‌లో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయని 420 రేవంత్ రెడ్డి అని ధ్వజమెత్తారు. ఆరు గ్యారెంటీల్లో ఒక్క హామీ అమలు చేసి, ఐదు చేసినట్లు ప్రగల్భాలు పలుకుతున్నారని కేటీఆర్ మండ ిపడ్డారు. ఫ్రీ బస్సుల్లో సీట్ల కోసం మహిళలు, టికెట్ల కోసం పురుషులు కొట్లాడుకుంటున్నారని చెప్పారు. డిసెంబర్ 9న రుణమాఫీ ఫైల్‌పై సంతకం చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు రుణమాఫీ ఊసేలేదని మండిపడ్డారు.

## ఎరువులు, విత్తనాల సరఫరాలో సమస్య రావొద్దు

### అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు

### విత్తన కంపెనీల గతేడాది బకాయిలను తీరుస్తామని వెల్లడి



హైదరాబాద్: ఎరువులు, విత్తనాల సరఫరాలో ఎక్కడా కూడా రైతులకు ఆటంకం రాకుండా చూడాలని, ఎప్పటికప్పుడు దీనిపై సమాచారం సేకరించాలని అధికారులకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. వానాకాలంలో ఇప్పటికే 6.26 లక్షల టన్నుల యూరియా, 0.76 లక్షల టన్నుల డీఏపీ, 3.84 లక్షల టన్నుల కాంప్లెక్స్, 0.29 లక్షల టన్నుల ఎంవోపీ ఎరువులను అందుబాటులో ఉంచామని వివరించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 50,942 క్వింటాళ్ల జీలుగు, 11, 616 క్వింటాళ్ల జనుము, 236 క్వింటాళ్ల పిల్లి పెసర విత్తనాలు అందుబాటులో తెచ్చామన్నారు. మరో 30, 400 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో రైతులకు సబ్సిడీపై సరఫరా చేస్తున్న పచ్చిరొట్ట ఎరువుల విత్తనాల పంపిణీ, మార్కెట్లలో అందుబాటులో ఉంచిన పత్తి ప్యాకెట్లు, అమ్మకాలు, సన్నరకాల లభ్యతపై అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వారం రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఒకేసారి పచ్చిరొట్ట విత్తనాలకు డిమాండ్ ఏర్పడిందని, అయినా సకాలంలో అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఆయా కంపెనీల గతేడాది బకాయిల విడుదలకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 13.32 లక్షల క్వింటాళ్ల సన్న రకాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. దీనిపై శనివారం రాజేంద్రనగర్ వ్యవసాయ వర్సిటీ ఆధ్వర్యంలో విత్తన మేళాను నిర్వహిస్తున్నామని తెలి పారు. రాష్ట్రంలో సన్నసాగును ప్రోత్సహించడం తమ ప్రభుత్వ ఉద్దేశమని, దానికనుగుణంగా తొలివిడతగా వీటికి రూ. 500 బోనస్ ప్రకటించామని, అధికారులు దీనిపై రైతుల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. త్వరలోనే రాష్ట్రస్థాయిలో వివిధ రైతు సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. సచివాలయంలో శుక్రవారం తుమ్మలతో అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వానాకాలం రైతు భరోసా, పంటల బీమా విధివిధానాలపై మంత్రితో చర్చించారు.



## పిన్నెల్లి జూన్ 6 వరకు నరసరావుపేటలోనే ఉండాలి... ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ హైకోర్టు

**నరసరావుపేట కౌంటింగ్ కేంద్రానికి వెళ్లొచ్చని వెసులుబాటు**

ఈవీఎం ధ్వంసం చేసిన కేసులో మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఏపీ హైకోర్టు ఊరట కలిగించిన సంగతి తెలిసిందే. జూన్ 6 వరకు పిన్నెల్లిపై చర్యలు వద్దంటూ హైకోర్టు నిన్నటి విచారణ సందర్భంగా పోలీసులను ఆదేశించింది. ఈ నేపథ్యంలో, పిన్నెల్లి ముందస్తు బెయిల్ పిటిషన్ పై హైకోర్టు ధర్మాసనం నేడు ఉత్తర్వులు జారీ చేసింది. పిన్నెల్లి కదలికలపై ఆంక్షలు విధించింది. వచ్చే నెల 6వ తేదీ వరకు నరసరావుపేటలోనే ఉండాలని స్పష్టం చేసింది. జూన్ 4న ఓట్ల లెక్కింపు సందర్భంగా మాచర్ల వెళ్లవద్దని పిన్నెల్లిని ఆదేశించింది. అయితే నరసరావుపేట కౌంటింగ్ కేంద్రానికి వెళ్లొచ్చని వెసులుబాటు కల్పించింది. ఇక, కేసు గురించి మీడియాతో మాట్లాడొద్దని ఆదేశించింది. కేసు గురించి సాక్షులతో కూడా మాట్లాడరాదని ఏపీ హైకోర్టు ఆంక్షలు విధించింది. అదే సమయంలో, పిన్నెల్లి కదలికలపై పూర్తి స్థాయిలో నిఘా ఉంచాలని... ఈ మేరకు పోలీసులకు ఉత్తర్వులు జారీ చేయాలని ఏపీ సీఈవోని ఆదేశించింది.



## నేను జైలు నుంచి పోటీ చేస్తే 70 స్థానాలకు 70 గెలుచుకుంటాం: అరవింద్ కేజ్రీవాల్

వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు తాను జైల్లోనే ఉంటే ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో 70 సీట్లకు 70 గెలుచుకుంటుందని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఇండియా టుడే టీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల వరకు తాను జైల్లోనే ఉంటే తన భార్య పోటీ చేయదని స్పష్టం చేశారు. తాను జైలు నుంచే పోటీ చేస్తానన్నారు. అప్పుడు ఢిల్లీలో అన్ని స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మా ఎమ్మెల్యేలందరినీ జైల్లో పెట్టి ఢిల్లీలో ఓటింగ్‌కు వెళ్లాలన్నారు. ప్రజలు ఏమైనా అమాయకులా? వారు అన్నీ గమనిస్తున్నారని తెలిపారు. ఢిల్లీలో తనను ఓడించలేనని తెలిసే ప్రధాని మోదీ ఢిల్లీ మద్యం కేసులో తనను ఇరికించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ కేసులో ఇరికించి తాను ముఖ్యమంత్రి పదవిని వదులుకోవాలని చూస్తున్నారన్నారు. తనకు అధికార యావ లేదని... కానీ తాను రాజీనామా చేస్తే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందన్నారు. తనను ఎంతకాలం జైల్లో ఉంచుతారనే దానికి ప్రధాని మోదీ మాత్రమే సమాధానం చెప్పగలరని ఎద్దేవా చేశారు. తాను సీఎం పదవికి రాజీనామా చేస్తే కనుక ఆ తర్వాత మిగిలిన ప్రతిపక్ష ముఖ్యమంత్రులను టార్గెట్ చేస్తారన్నారు.

## విపక్ష నేతలు నాకేమీ శత్రువులు కాదు: మోదీ



న్యూఢిల్లీ: విపక్ష నేతలను తాను ఎప్పుడూ శత్రువులుగా భావించలేదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఓ జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. అందర్నీ కలుపుకొని వెళ్లాలన్నదే తన ఉద్దేశమని చెప్పారు. విపక్షాల దాడులు, తన అభివృద్ధి సిద్ధాంతం, ప్రస్తుతం నడుస్తున్న లోక్‌సభ ఎన్నికలు సహా పలు అంశలపై ప్రధాని సమాధానమిచ్చారు. విపక్ష నేతలు చేస్తున్న విమర్శలపై అడిగిన ఒక ప్రశ్నకు మోదీ సమా ధానమిస్తూ, వాళ్లను తాను ఎప్పుడూ శత్రువులుగా అనుకోలేదని, ఎవరినీ తాను తక్కువగా అంచనా వేయనని చెప్పారు. విపక్షాలు 60 నుంచి 70 ఏళ్ల పాలించాయని, వాళ్లు చేసిన మంచి పనుల నుంచి కూడా తాను నేర్చుకోవాలని చూస్తానని చెప్పారు. అనుభవజ్ఞులైన విపక్ష నేతలు ఏదైనా నిర్మాణాత్మక విమర్శలు కానీ, సూచనలు కానీ చేస్తే తాము స్వాగతిస్తానని అన్నారు. దేశానికి మేలుచేసే ఆలోచనతో ముందుకు వస్తే మరీ మంచిదని చెప్పారు. ఎవరికీ చెడు చేయాలనే ఆలోచన తనకు ఉండదన్నారు. "పాత భావజాలానికి వదిలించుకోవాలి. 21వ శతాబ్దంలో భారతదేశ భవిష్యత్ నిర్మాణానికి ఎప్పుడో 18వ శతాబ్దంలో వాడుకలో ఉన్న సంప్రదాయాలు, చట్టాలు పనిచేయవు. రిఫార్మ్, పెర్‌ఫార్మ్, ట్రాన్స్‌ఫార్మ్ ద్వారా మార్పు తీసుకురావాలని నేను కోరుకుంటాను" అని మోదీ చెప్పారు.

**మమత చెప్పింది నిజమే...**

జూన్ 4 (ఎన్నికల ఫలితాల తేదీ)వ తేదీతో బీజేపీ సారథ్యం లోని ప్రభుత్వానికి గడువు తీరిపోతుందని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ చేసిన వ్యాఖ్యలపై అడిగినప్పుడు, ఆమె నిజమే చెప్పారని మోదీ సమాధానమిచ్చారు. "జూన్ 4వ తేదీతో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం గడువు తీరిపోతుంది. ఆ తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. ప్రభుత్వ పదవీకాలం రాజ్యాంగపరంగా ముగియాల్సి ఉన్నప్పుడు దానిని రాజకీయం చేయకూడదు. ఎన్నికల తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. మేము ఏర్పాటు చేస్తాం" అని మోదీ అన్నారు. ప్రభుత్వంపై ఏర్పాటుపై మరింత స్పష్టత ఇస్తూ..."నేను చెక్కుచెదరను. నేను కాశీ (వారణాసి) నుంచి వచ్చాను, కాశీ ఎప్పటికీ చెక్కుచెదరదు" అని పరోక్షంగా తామే మరోసారి అధికారంలోకి వస్తామని మోదీ సంకేతాలిచ్చారు.



## శ్రీధర్ రెడ్డి హత్యను రాజకీయంగా వాడుకోవడానికే నాపై నిందలు: మంత్రి జూపల్లి

### అందుకే తనపై కోపంతో అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం

తాను, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్‌పై ఎప్పుడైతే తిరుగుబాటు చేశామో... అప్పుడు ఆ పార్టీపై కోలుకోలేని దెబ్బపడిందని... ఆ కోపంతో తనపై బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శ్రీధర్ రెడ్డి హత్యను రాజకీయంగా వాడుకోవడానికి తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మృతుడికి అనేక వివాదాల్లో ప్రమేయం ఉందన్నారు. ఈ హత్యపై పూర్తి వివరాలు తెలియకుండా తప్పుడు ఆరోపణలు సరికాదన్నారు. శ్రీధర్ రెడ్డి కుటుంబంలో భూతగాదాలు ఉన్నాయని, ఆర్థిక లావాదేవీలు ఉన్నాయన్నారు. ఈ విషయం మండలంలో అందరికీ తెలుసునని చెప్పారు. కారణం ఏదైనా కావొచ్చు... ఈ అంశంపై నిష్పక్షపాతంగా విచారణ జరగాలని... దోషులకు శిక్ష పడాలన్నారు. బీఆర్ఎస్ హత్యా రాజకీయాలు చేయడం సరికాదన్నారు. గతంలో తమ కార్యకర్తలు చనిపోయినప్పుడు తాము ఎప్పుడూ ఇలాంటి ఆరోపణలు చేయలేదన్నారు. హత్యలకు, రాజకీయాలకు ముడిపెట్టి మాట్లాడటం సరికాదన్నారు. శ్రీధర్ రెడ్డికి ఆయన కుటుంబంతోనే తగాదాలు ఉన్నాయని జూపల్లి పేర్కొన్నారు. కానీ కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ హత్యలో ఎవరి ప్రమేయం ఉందో పోలీసులు తేలుస్తారన్నారు. కానీ తనపై అసత్య ప్రచారం సరికాదన్నారు. కేటీఆర్‌కు దమ్ముంటే గ్రామానికి వచ్చి ప్రజలను అడిగి నిజం తెలుసుకోవాలని సూచించారు. ఈ హత్య కేసులో సీబీఐ విచారణకు... జ్యుడీషియల్ విచారణకు కూడా తాను సిద్ధమన్నారు. హత్య విషయంలో తనపై నిందలు వేస్తోన్న కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఏం ముఖం పెట్టుకొని పట్టభద్రుల ఓట్లు అడుగుతున్నావు కేటీఆర్

### యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అందే నరేష్ యాదవ్



సంస్థాన్ నారాయణపూర్, మే24( వార్త మిర్రర్): సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అందె నరేష్ యాదవ్ మాట్లాడుతూఏ మొహం పెట్టుకొని పట్టబద్రుని ఓట్లు అడుగుతున్నావు కేటీఆర్ గతంలో రేషన్ కార్డులు కూడా ఇవ్వని ప్రభుత్వం మీ బీఆర్ఎస్ ప్రభుత్వం.. మునుగోడు లో నీ 420 మాటలు చెల్లవు. మీరు ఇంకా మీ ప్రభుత్వమే నడుస్తుంది అనుకోని భ్రమలో ఉన్నారా..బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తీన్మార్ మల్లన్న పైన కేసులు పెట్టించిన ఘనత మీకే దక్కింది కదా.. ఇకనైనా గుర్తించి తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగాయూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు అందె నరేష్ యాదవ్ కోరారు.



## భువనగిరి పార్లమెంటు, పట్టభద్రుల ఎమ్మెల్సీ రెండు స్థానాల్లో విజయం మనదే

### భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భారతీయ జనతా పార్టీ నారాయణపూర్ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు స్థానాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్ని భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ 6,గ్యారంటీల అమలులో విఫలమైందని అన్నారు, రేవంత్ రెడ్డి సర్కార్ అబద్దాల హామీలతో కాలయాపన చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని తెలిపారు.తెలంగాణలో ఏ ఎన్నికలైనా ఎగిరేది భారతీయ జనతా పార్టీ జెండా నేనని అన్నారు.సుర్వి రాజు గౌడ్ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలిపారు.



## ప్రశ్నించే గొంతుక ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వెయ్యండి

### బిఆర్ఎస్ నాయకులు రాసాల వెంకటేశ్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిఉమ్మడి నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి, మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు, బి ఆర్ ఎస్ నాయకులు రాసాల వెంకటేష్ సాగర్, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపిస్తేనే పట్టభద్రుల సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు . విద్యావంతులు, పట్టభద్రులు ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బిక్షం ,తెలంగాణ బిక్షం, బాకారం నాగరాజు, శ్రీనివాస్, రాసాల విజయ్ ,వడ్డేపల్లి రాములు, తదితరులు పట్టభద్రులను ఏనుగుల రాకేష్ రెడ్డి నీ గెలిపించాలని ప్రచారంలో పాల్గొన్నారు



## బొమ్మలరామారం గ్రామంలో జరిగే బీరప్ప కళ్యాణ మహోత్సవానికి ప్రత్యేక ఆహ్వానం

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ కు ఆహ్వాన పత్రాన్ని అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిబొమ్మలరామారం గ్రామంలో జరిగే బీరప్ప కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్ కు తాజ్పూర్ గ్రామంలో తన నివాసంలో బీరప్ప కళ్యాణ మహోత్సవ ప్రత్యేక ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. బొమ్మలరామారం బీరప్ప ఆలయ కమిటీ సభ్యులు. శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన బీరప్ప కళ్యాణ మహోత్సవాలు కనుల పండుగగా ఆధ్యాత్మికంగా భక్తిశ్రద్ధలతో జరిపితే గ్రామాల్లో ప్రజలు సుఖశాంతులతో గ్రామాలు పాడి పంటలతో సస్యశ్యామలంగా ఉంటాయని అన్నారు .బీరప్ప కళ్యాణ మహోత్సవానికి తప్పకుండా కుటుంబ సభ్యులతో హాజరవుతానని తెలిపారు

# సీపీఐ ఆధ్వర్యంలో మామిడి మార్కెట్ సందర్శన



వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: మే 24:ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల జిల్లా సమితి కార్యదర్శి వెన్నె సురేష్ మరియు కార్యకర్తలు కలిసి మామిడి వ్యవసాయ మార్కెట్లో సందర్శించి అక్కడ ఉన్న రైతుల మరియు కూలీల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారి దృష్టికి వచ్చిన విషయాలను మీడియా వారితో పంచుకోవడం జరిగిందని ఈ సందర్భంగా వెన్న సురేష్ మాట్లాడుతూ ముఖ్యంగా బంగినపల్లి తన్నుకు 35 వేల రూపాయలు కమిషన్ ఏజెంట్లు రైతులకు ఇస్తుంటే మార్కెట్ కమిటీ కార్యదర్శి మాత్రము పత్రికలు ఇచ్చిన సమాచారం ప్రకారం సరాసరి 45 వేల రూపాయలని చెప్పడం అన్యాయమైన విషయమని సరే ఒకసారి అంటే అత్యల్పం 35 వేల రూపాయలు తన్నుకు అత్యధికం 55 వేల రూపాయలు 55 వేల రూపాయలకు తన్నుకు ఏ రైతు దగ్గర కొనుగోలు చేశారొ చూపగలుగుతారా కార్యదర్శి అని అడి ప్రజలను రైతులు నమ్మించే ప్రయత్నం చేసి ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని నమ్మించే ప్రయత్నం జరుగుతుందని అనుమానం కలుగుతుందని మా కలుగుతున్న అనుమానాన్ని దూరం చేసే ప్రయత్నం మీరే చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు అలా చేయని పక్షంలో పది రూపాయలు ఎక్కడికి వెళ్తున్నాయో కార్యదర్శి చెప్పాలని రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్న స్థానికంగా కాంగ్రెస్ నాయకులు టీ జీవన్ రెడ్డి మార్కెట్ సందర్శించి రైతులకు జరుగుతున్న అన్యాయం పట్ల ఎటువంటి చర్య తీసుకోపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు కమిషన్ ఏజెంట్లు రైతుల వద్ద నుండి ప్రతి తన్నుకు ధరలో రైతుల నుండి 4శాతం కమిషన్ తీసుకోవాలి కాని దానికి విరుద్ధంగా 10 శాతం తీసుకోవడం నాలుగు శాతం తీసుకుంటున్నట్టు రసీదు ఇస్తూ డబ్బులు ఇచ్చి సందర్భంలో మరో తెల్ల కాగితం లో 10 శాతం కమిషన్ తీసుకొని రైతులకు ఇస్తున్నారని వివిధ పత్రికల్లో తరచుగా ఇవే అంశంపై వార్తలు వస్తున్న స్థానిక లీడర్లు అధికార పార్టీలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ప్రతిపక్షంలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు అలాగే బిజెపి నాయకులు ఎవరు కూడా స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని ఆ 6% కమిషన్ లో అధికార ప్రతిపక్ష ప్రధాన పార్టీలకు వాటా ఉందా అని అనుమానం కలుగుతుందని ఈ సందర్భంగా వెన్న సురేష్ అనుమానం వ్యక్తం చేశారు. హమాలీలకు టన్నుకు 261 రూపాయలు ఇవ్వవలసి ఉండగా ఇష్టారీతిగా 150,200ఇవ్వడం జరుగుతుంది ఇది అన్యాయం కాదా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన హమాలీలు హమాలీలు కాదా ప్రజలను ఓటర్లుగా చూడడం మానేసి ప్రధాన పార్టీలు వాళ్ళని మనుషులుగా చూసే ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు ఇంత జరుగుతున్న ప్రధాన పార్టీలు పట్టించుకోవడం లేదంటే ఖచ్చితంగా ఈ దోపిడీలో వారికి వాటా ఉందని రైతుల అనుకోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు అలాగే మామిడి తోటల్లో పనిచేయించుకోవడానికి వలస కూలీలను తీసుకెళ్తున్న వ్యక్తులు వారికి సరియైన వేతనాలు ఇవ్వకుండానే మహిళలకు ఓ వేతనం పురుషులకు మరో వేతనం ఇచ్చి శ్రమ దోపిడీ చేస్తున్నారని ఇట్టి విషయని కార్మిక శాఖ దృష్టికి తీసుకెళ్తామని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కిసాన్ సభ నాయకులు వెన్న మహేష్, ఏఐటీయూసీ నాయకులు దేవదాసు పాల్గొన్నారు

# నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా

### రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

### దొంగతనాల నివారణకు నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి




జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు చాలా రోజుల నుండి పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వాటిని సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా పని చేయాలని నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాట చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ సూచించారుజిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఇప్పటివరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు గుర్తు తెలియని మృతదేహాలు దొరికినప్పుడు కేసు నమోదు చేయగానే వెంటనే ఫోటోలు సీసీటీఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలని సూచించారు దీని ద్వారా ఎక్కడైనా మిస్సింగ్ పర్సన్ ఉంటే రాష్ట్రవ్యాప్తంగా గుర్తించి మిస్సింగ్ కేసులను ఛేదించవచ్చని సూచించారు. దోపిడీ దొంగతనాలు ఇతర రకాల నేరాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవడంతో పాటు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు దొంగతనాల నివారణకు రాత్రిపూట పెట్రోలింగ్ వ్యవస్థను నిఘా వ్యవస్థను పటిష్ట పరచాలి అని తెలిపారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేర నియంత్రణ చర్యలలో కీలక పాత్ర పోషించే సి సి కెమెరాల ఏర్పాటు లో ప్రజలకు సీసీ కెమెరాల ఉపయోగలపై అవగాహన కలిగిస్తూ ప్రజలను వ్యాపారులను భాగస్వామ్యులను చేయాలని జిల్లాలో ఎక్కడెక్కడ సిసి కెమెరాలు ఎన్ని ఉన్నాయి, ఎన్ని కెమెరాలు పని చేయు స్థితిలో ఉన్నాయి ఇంకా ఎన్ని ప్రదేశాల్లో అవసరం ఉన్నాయో పూర్తి వివరాలు సేకరించాలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాలపై నిఘా ఉంచాలని వారిపై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో గంజాయి,మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీస్ యంత్రంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహించాలని అన్నారు వివిధ జిల్లాల నుండి జిల్లాకు వచ్చే గంజాయి మూలలను కీలక వ్యక్తులను గుర్తించి వారి పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు లోక్ అదాలత్ దృష్ట్యా పోలీస్ అధికారులు రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారునకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో క్రిమినల్ కేసులు నమోదు చేస్తాంజిల్లా పరిధిలో నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయాలకు పాల్పడే విక్రయదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులను నమోదు చేస్తాము అని తెలిపారు మరియు సీడ్స్ అండ్ ఫర్టిలైజర్స్ షాప్ యజమానులు నిబంధనలకు లోబడి వ్యాపారాలు చేసుకోవాలనినాణ్యమైన విత్తనాలు ఎరువులు రైతులకు అందించాలని సూచించారు మార్కెట్లో బిటి3 పత్తి విత్తనాలకు ఎలాంటి పర్మిషన్ లేదు అనుమతి లేని విత్తన విక్రయాల దారులవద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని సూచించారు మరియు విత్తనా డీలర్లుల వద్ద నే విత్తనాలు కొనుగోలు చేయలని తప్పనిసరిగా బిల్ అడిగి తీసుకోవాలని తెలిపారు మరియు గ్రామాల్లోకి వచ్చి విత్తనాలు అమే వారి వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని తెలిపారు ఎవరైనా గ్రామాల్లో కి వచ్చి విత్తనాలు అమ్ముచుంటే ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేదని వాటిని కొన వద్దని సూచించారు గ్రామాల్లోకి వచ్చి ఎవరైనా విత్తనాలు అమ్మితే కొనుగోలు చేయ వద్దని వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లకు వ్యవసాయ అధికారుల కు తెలపాలని లేదా డయల్ 100 కాల్ చేసి తెలిపినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని గారు తెలిపినారు ఈ యొక్క నకిలీ విత్తనాల నివారణ కోసం స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యొక్క టీం జిల్లాలో వ్యవసాయ అధికారులను సహాయంతో అన్ని ఎరువుల దుకాణంలో తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారుఈ సమావేశంలో డీఎస్పీలు రవీంద్ర కుమార్, రఘు చందర్, ఉమామహేశ్వర రావు, రంగారెడ్డి, వ్యవసాయ అధికారులు , డిసిఆర్బి, సిసిఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ , రఫీక్ ఖాన్, సి.ఐ లు, ఎస్.ఐ లు, డిసిఆర్బి, ఐటీ కోర్ పాల్గొన్నారు.

# కార్మికులకు నాణ్యమైన రక్షణ పరికరాలు అందజేయాలి

మందమర్రి మే 24: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు నాణ్యమైన రక్షణ పరికరాలు, పనిముట్లు అందజేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శ న్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏరియాలోని కేకే 5 గనిని సందర్శించి, కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికులకు నాణ్యమైన చేతి గ్లౌజులు, బూట్లు ఇవ్వాలన్నారు. పాలచెట్టు ఎంవిటిసి నుండి గని వరకు సిమెంట్ రోడ్డు మంజూరు చేయించి, పనులు సైతం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం డిసెంబర్ 27న సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించగా, ఎన్నికల్లో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ విజయం సాధించిందని, కానీ ఇప్పటివరకు యాజమాన్యం గుర్తింపు పత్రాన్ని యూనియన్ ఇవ్వలేదని ఆరోపించారు. ఇప్పటికైనా త్వరగా గుర్తింపు పత్రాన్ని అందజేయాలని, లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, గని ఇంచార్జ్ కంది శ్రీనివాస్, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ కుమార్,



అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ప్రేంలాల్, షిఫ్ట్ ఇంచార్జ్ గోవిందుల రమేష్, కమిటీ సభ్యులు ఎస్ కొండయ్య, గుమ్మడి సంపత్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ బానోత్ నాగేశ్వరరావు, నాయకులు భూక్యా రాజేందర్, రాజ్ కుమార్, హేమచంద్, భగవాన్ రెడ్డి లు పాల్గొన్నారు.



## డిజిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పుకున్న పార్వతి రాజిరెడ్డి

మందమర్రి మే 24: వార్త మిర్రర్ ప్రతినిధి డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డిజిఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కొరకు నిర్వహిస్తున్న ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్ష పదవి పోటిలో నుండి స్వచ్ఛందంగా వైదొలుగుతున్నట్లు డిజిఎఫ్ నాయకుడు పార్వతి రాజిరెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పత్రికా విలేకరులకు, మీడియా ప్రతినిధులకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి, జర్నలిస్టు ఉద్యమాలను బలోపేతం చేయాలని ఏర్పడిన డీజిఎఫ్ రాష్ట్ర నాయకత్వానికి జరుగుతున్న ఎన్నికల్లో తాను పోటీలో ఉండడం లేదని స్పష్టం చేశారు. డిజిఎఫ్ ఏర్పడింది మంచి లక్ష్య సాధన కోసమని, అలాంటి నాయకత్వ విధానాలు చాలాకాలం కొనసాగాలనే సదుద్దేశంతోనే తాను పోటీ నుండి వైదొలుగుతున్నట్లు తెలిపారు. సభ్యులంతా జరగబోయే ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి పూర్తి న్యాయం చేసే అభ్యర్థులనే ఎన్నుకోవాలని సూచించారు. జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరంగా డిజిఎఫ్ పోరాడుతుందని, ఓడిన, గెలిచిన సంఘం అభివృద్ధి కోసం సభ్యులందరూ సహృదయంతో సహకరించాల్సిందిగా కోరారు.



## పలువురిని పరామర్శించిన డాక్టర్ రాజా రమేష్

మందమర్రి మే 24: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణం, మండలంలో బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ శుక్రవారం పర్యటించి, పలువురిని పరామర్శించారు. పట్టణ మున్సిపాలిటీ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు కొమురమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ఆమె ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించి, కొంత ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం చెన్నూరు నియోజకవర్గ బిజెపి నాయకులు అందుగల శ్రీనివాస్ మామ కోల ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జే రవీందర్, టీబీజీకేఎస్ నాయకులు మేడిపల్లి సంపత్, బడికెల సంపత్, నాయకులు బందారి సూరిబాబు, బట్టు రాజ్ కుమార్, సట్టు పోశం, హరీష్ పొన్నం లు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో 3 బంగారు పతకాల విజేత -అంబోజు అనిల్ కుమార్



హైదరాబాద్,మే 24( వార్త మిర్రర్ ):హైదరాబాద్ గచ్చిబౌలిలోని స్టేడియంలో 22 నుంచి 23 వరకు జరిగిన మొదటి పాన్ ఇండియా మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ - 2024 లో అంబోజు అనిల్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ 45 సంవత్సరాల విభాగంలో మూడు బంగారు పతకాలు సాధించడం జరిగింది అందులో 400 మీటర్లు,800 మీటర్లు 3,000 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకాలను విజేతగా సాధించడం జరిగింది త్వరలోనే ఆస్ట్రేలియాలో జరిగే అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది గతలో సౌత్ కొరియా ,థాయిలాండ్ దేశాలలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని అక్కడ కూడా విజేతగా నిలవడం జరిగింది త్వరలో జరగబోయే అంతర్జాతీయ పోటీలకు ఎంపిక వాడడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది.

## మెరిట్ స్కాలర్ షిప్ కు మోడల్ పాఠశాల విద్యార్థులు ఎంపిక

మందమర్రి మే 24: వార్త మిర్రర్ ప్రతినిధి కేంద్ర ప్రభుత్వం 8వ తరగతి చదివే విద్యార్థులకు నిర్వహించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్(ఎన్ఎంఎంఎస్) ఉపకార వేతనానికి పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల విద్యార్థులు 10 మంది ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ జయ కృష్ణారెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉపకార వేతనానికి ఎంపికైన వారిలో బి శ్రీనిత్ వర్మ, కే దీక్షిత్, కే సిద్ధార్థ, ఈ హర్ష శ్రీ, బి సాత్విక్ వర్మ, ఎన్ హారిక, ఎస్ హర్షవర్ధన్, ఎండి చాహత్, ఎస్కె అభినా ఫిర్దోస్ లు కలరని తెలిపారు. ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులకు నాలుగు సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల ఉపకార వేతనం అందుతుందన్నారు. ఈ ఫలితాలతో జిల్లాలోనే పట్టణ ఆదర్శ(మోడల్) పాఠశాల వరుసగా రెండవసారి ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులను, అదనపు తరగతులు నిర్వహించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.



## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న గడ్డం వంశీకృష్ణ

### -ప్రత్యేక పూజలు నిర్వహించిన వంశీ -



మందమర్రి మే 24: వార్త మిర్రర్ ప్రతినిధి ధర్మారం మండలం ఖిలా వనపర్తి లక్ష్మీ నరసింహస్వామిని పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు స్వామివారి రథోత్సవంలో పాల్గొన్నారు. ఈసం దర్భంగా గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, పెద్దపల్లి ఎంపీగా తనను పార్లమెంట్ ప్రజలు తనను గెలిపిస్తున్నారని ధీమా వ్యక్తం చేస్తూ, దానికి చాలా ఆనందంగా ఉందన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు అమల్లోకి వచ్చాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. పెద్దపల్లి ఎంపీ గా తాను గెలుపొందిన అనంతరం పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్, మందమర్రి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బానోతు నీలయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుల అంజి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సిద్ధం జనార్ధన్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

మందమర్రి మే 24: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణ ప్రెస్ క్లబ్ నూతన పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్, ప్రధాన కార్యదర్శి కడారి శ్రీధర్, కోశాధికారి బూర్ల రాజ్ కుమార్ లు తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రెస్ క్లబ్ లో క్లబ్ పూర్తిస్థాయి కమిటీని నియమించి, సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులుగా వాసాల లింగయ్య, కొక్కుల సారంగపాణి, జాడి ముకుందం, గౌరవ అధ్యక్షులుగా తేళ్ల విజయ్ కుమార్, మాదాసు కుమారస్వామి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా తులసీ శ్రీనివాస్, కుర్రె శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఉప్పులేటి నరేష్, సకినాలు శంకర్, సయ్యద్ వజీర్, పల్లె సమ్మయ్య, సంయుక్త కార్యదర్శులుగా కున్సోత్ సంపత్, కుమ్మరి రమేష్, ప్రచార కార్యదర్శులుగా ఎండి హుస్సేన్, మర్రి దేవేందర్, జాడ క్రాంతికుమార్, కార్యవర్గ సభ్యులుగా మర్రి శ్రీకాంత్, ఎండి అక్బర్, చిలుక సంజీవ్, ఇప్ప వెంకటేష్, క్లబ్ ఇంచార్జ్ గా శ్రీ రామోజు సంతోష్ చారీ లను నియమించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంజీవ్ కు ఘన సన్మానం

మందమర్రి మే 24: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గాండ్ల సంజీవ్ ను శుక్రవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో ప్రజా సేవా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడితూ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంజీవ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ, శాలువాతో ఘనంగా సన్మానించి , జ్ఞాపికను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్, ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, పట్టణ అధ్యక్షుడు నదిపట రాజుకుమార్, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, సభ్యులు సునార్కర్ రాంబాబు, జావిద్ ఖాన్, సుందర్, సుజిత్ లు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బీరప్ప కామరాతుల కళ్యాణ వారోత్సవాలు

### -అలరిస్తున్న కళాకారుల అద్భుత విన్యాసాలు





మందమర్రి మే 24: వార్త మిర్రర్ ప్రతినిధి జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాం పల్లి గ్రామంలో బీరప్ప కామరాతుల కళ్యాణ వారోత్సవాల్లో అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి వారోత్సవాలు భాగంగా గురువారం రాత్రి దాచిన దేవుళ్లను శుక్రవారం భీర్న పూజారులు వారి కుల సాంప్రదాయ ఆచారం ప్రకారం తీసుకువచ్చేందుకు పలువురు గొల్ల కురుమ మహిళలు, బీర్ల పూజారులకు కాళ్ళకు గజ్జలు కట్టి, ఒళ్లంతా గంధం పూసి, హస్తాలు వేసి ముస్తాబు చేసుకొని, డోలు, తాళాలు వాయించుకుంటూ, ఊరి కుల పెద్దమనిషి ఇంటి నుండి బయలుదేరి, గోదావరి నది తీరం వరకు డోలు, తాళాలతో డిల్లంబలం కొట్టుకుంటూ వెళ్లారు. ముఖ్యంగా బీర్న కళాకారులలో ప్రత్యేక శిక్షణ పొందిన కళాకారులు ఒకరి పైన ఒకరు 3 అంతస్తులుగా నిలుచుని, డోలు కొట్టడం, కటారులను రెండు చేతులతో పట్టుకొని ఏమాత్రం ఒంటికి గాయాలు కాకుండా తిప్పుతూ, చేసిన అద్భుత విన్యాసాలు గ్రామ ప్రజలను భక్తులను చూపులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గోదావరినదిలో గురువారం రాత్రి దాచిన లింగాల(దేవుళ్ల)ను వెలికి తీసి, సాంప్రదాయం ప్రకారం గంగా దేవికి పట్నం వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరి కుల పెద్దతో పాటు కమిటీ సభ్యులు, పలువురు గ్రామస్తులు గోదావరి నదిలో స్నానం చేసి, సీతారాంపల్లి లోని దేవాలయం వరకు తలపై మోసుకుంటూ తీసుకువచ్చి, గుడిలో యధా విధిగా ప్రతిష్ఠించారు. ప్రతిష్టించిన దేవుళ్లకు ఆదివారం కళ్యాణం జరగనుండగా, ఆ కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం కలదు. కళ్యాణ మహోత్సవానికి హాజరై భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో ఇప్పటికే చలువ పందిర్లతో పాటు కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని కుల పెద్దతో పాటు కమిటీ సభ్యులు తెలిపారు.

## పట్టపద్రుల ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజల తరపున హెచ్చరికలా ఉంటుంది

**- బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు**

**యూనివర్సిటీ గోల్డ్ మేడలిస్ట్**

**ఏనుగుల రాకేష్ రెడ్డి కావాలో**

**బ్లాక్ మెయిల్ తీన్మార్ మల్లన్న కావాలో పట్టా బద్రులే తేల్చుకోవాలి**

**రాకేశ్ రెడ్డి కి ఓటు వేస్తే శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక కదం తొక్కుతుంది**

**రైతుబిడ్డ విద్యావంతుడు గోల్డ్ మెడలిస్ట్ రాకేష్ రెడ్డి పక్కన ఒకటి అని రాసి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి అని పట్టా బద్రులను కోరిన కేటీఆర్**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 24ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తానని చెప్పాడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు అవుతున్న కూడా రైతులకు ఒక్క రూపాయి కూడా రుణమాఫీ చేయలేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.శుక్రవారం వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి ఎనుగు రాకేష్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలో ఉన్న బాలాజీ ఫంక్షన్ హాల్ లో మునుగోడు నియోజకవర్గస్థాయి బిఆర్ఎస్ పార్టీ పట్టా బద్రుల ప్రచార సమావేశంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుపాల్గొని మాట్లాడుతూ..ఎన్నో అబద్ధపు హామీల తో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలలో ఎన్ని అమలు అయ్యాయో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డకు 2500 రూపాయలు అకౌంట్ లో పడతాయని చెప్పి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో ప్రియాంక గాంధీ, అదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ తెలంగాణలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డ కు 2500 రూపాయల పథకం అమలు చేస్తున్నామని జుటా మాటలు చెప్పడం సిగ్గుచేటు చర్య అన్నారు. రైతులకు రైతు భరోసా 15 వేలు, కౌలు రైతులకు కూడా 15 వేల రూపాయలు, ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తా మని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇప్పటివరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని అన్నారు.రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు కాదని పక్క రియల్ ఎస్టేట్ మనిషి అని ఆయనకు రైతుల కష్టాలు ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు. ఉచిత బస్సు పథకం వలన ఆడబిడ్డలు కొట్టుకుంటున్నారు,మగవాళ్ళు తీట్టుకుంటున్నారని అన్నారు.ఆడబిడ్డలకు స్కూటీలు,కళ్యాణ లక్ష్మి ద్వారా లక్షతోపాటు తులం బంగారం ఇస్తానన్న రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఇచ్చారా అని ప్రశ్నించారు. మొట్టమొదట తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ హయాంలో 9 సంవత్సరాలలో నాలుగు వందల సంక్షేమ పథకాలు అమలు చేశామని అన్నారు.కెసిఆర్ ఉన్నప్పుడు కరెంటు కష్టాలు లేవని రైతులకు కూడా ఎలాంటి కష్టాలు లేవని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మరలా కరెంటు కష్టాలు, రైతుల కష్టాలు చూస్తూనే ఉన్నామన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ సమస్యతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతుంటే టిఆర్ఎస్ ప్రభుత్వం నల్లగొండ జిల్లా ప్రజల కోసం మిషిన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటి కి మంచినీరు అందించి ఫ్లోరోసిస్ సమస్య లేకుండా చేశామని అన్నారు.తెలంగాణ రాకముందు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ లేదని తెలంగాణ వచ్చాక మూడు మెడికల్ కాలేజ్ లు మంజూరు చేసామన్నారు.వెయ్యి సంవత్సరాలు గుర్తుండేలా శ్రీ యాధాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంను అభివృద్ధి చేశామని తెలియజేశారు.రాష్ట్రంలోనే అత్యధికంగా వరి పండుతున్న జిల్లా ఉమ్మడి నల్లగొండ జిల్లా అని అన్నారు ఆనాడు తెలంగాణ రాకముందు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఒక్క మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లేదని, కేసీఆర్ వచ్చాక 1600 మెగా వాట్ల ఉత్పత్తి చేశామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి సెక్రటేరియట్లో లంకె బిందలు ఉన్నాయని అనుకున్నామని కానీ ఇక్కడ ఖాళీ కుండలు ఉన్నాయని చెప్పడం చూస్తుంటే రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ మరలా దోచుకుందామని చూస్తుందని స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ చేసే మోసపూరిత మాటలు ప్రజలు నమ్మవద్దని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని గుర్తు చేశారు. పట్టాభద్రుల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు మేథు మదనం చేసి నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పై 56 కేసులు ఉన్నాయని అలాంటి వ్యక్తిని పట్టా బద్రుల ఎన్నికల్లో నిలబెట్టి కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నం చేస్తుందని అలాంటి వ్యక్తికి పట్టాభద్రులే తమ ఓటుతో సమాధానం చెప్పాలని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సామాన్య రైతుబిడ్డ, విద్యావంతుడు, మంచి యూనివర్సిటీలో గోల్డ్ మెడలిస్ట్ సాధించిన ఏనుగుల రాకేష్ రెడ్డిని బరిలో నిలిపింది అన్నారు.పట్టపద్రుల ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజల తరపున హెచ్చరికలా ఉంటుందని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేశ్ రెడ్డి కి ఓటు వేస్తే శాసనమండలిలో గల్ల బట్టి నిధులు కావాలని నిలదీస్తాడని అలాంటి వ్యక్తికి పట్టాభద్రులు పట్టం కట్టాలని అన్నారు.ఒకవైపు యూనివర్సిటీ గోల్డ్ మేడలిస్ట్ ఏనుగుల రాకేష్ రెడ్డి మరోవైపు బ్లాక్ మెయిల్ తీన్మార్ మల్లన్న ఎవరు కావాలో పట్టా బద్రులే తెలుసుకోవాలని అన్నారు.రైతుబిడ్డ విద్యావంతుడు గోల్డ్ మెడలిస్ట్ రాకేష్ రెడ్డి పక్కన ఒకటి అని రాసి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని పట్టాభద్రులను కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి,జడ్పీ చైర్ పర్సన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ,మాజీ రాజ్యసభ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్,మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, క్యామ మల్లేష్, పల్లె రవికుమార్, చెరుకు సుధాకర్, చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి బిఆర్ఎస్ చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, నాయకులు బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, పెద్దిటి బుచ్చిరెడ్డి, తాడూరి పరమేష్, చిన్నం బాలరాజు, ఉడుగు మల్లేష్, ఢిల్లీ మాధవరెడ్డి,తూర్పునూరి మల్లేష్ గౌడ్, తొర్పునూరి నరసింహ గౌడ్, సుర్వి బాలరాజు గౌడ్, చెవగొని మహేష్ గౌడ్, గంజి వినయ్ అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, పట్టా బద్రులు పాల్గొన్నారు.

## వికసించిన మే పుష్పం



మందమర్రి మే 24: వార్త మిర్రర్ ప్రతినిధి ప్రతీ ఏటా మే నెలలో ప్రకృతి ప్రియులను అలరించే మే పుష్పం వికసించింది. పట్టణంలోని యాపల్ పాత పోలీస్ స్టేషన్ ఏరియాలోని దండవేణి ఐలయ్య నివాసంలో మే పుష్పం వికసించింది. కాలనీ వాసులు ప్రజలు దీనిని చూసేందుకు ఆసక్తి కనబరిచారు. ఏడాదిలో ఒక్కసారే వికసించే ఈ మే పుష్పం అందరినీ ఆకట్టుకుంటుంది. మే నెల రాగానే ఈ పుష్పం కోసం అనేక మంది ప్రకృతిని ఆస్వాధించే వారు ఆసక్తిగా ఎదురు చూస్తారు. కేవలం మే మాసంలోనే వికసించే ఈ పుష్పం వారం రోజులు వరకు మాత్రమే ఉంటుందని ప్రకృతి ప్రేమికులు తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఏకరూప యూనిఫామ్ తయారీని పరిశీలించిన మున్సిపల్

కమిషనర్ యూసుఫ్ మిర్యాలగూడ, మే 24:-( వార్త మిర్రర్) అమ్మ ఆదర్శ పాఠశాలలు కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాం దుస్తులు కుట్టే పనులను స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్ శుక్రవారం పరిశీలించారు. స్థానిక ముత్తిరెడ్డికుంట కమ్యూనిటీ హాలులో కమిటీలోని స్వయం సహాయక సంఘాల మహిళలు దుస్తులు కుట్టే పనులను పరిశీలించి నాన్యమైన పని చేయాలన్నారు. మిర్యాలగూడ దుస్తుల పుట్టే పనులను పరిశీలించిన పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల సుమారు 4,225 మంది విద్యార్థుల దుస్తులను ప్రకాష్ నగర్, శాంతినగర్, ముత్తిరెడ్డికుంట కమ్యూనిటీ హాలుల్లో మహిళలు కుడుతున్నారన్నారు. ఆయన వెంట మెప్మా టీఎంసి బక్కయ్య, సిఓ ఏం. శ్రీనివాస్ లున్నారు.



## మేయర్ లతా ప్రేమ్ గౌడ్ ను కలిసిన ఉప్పర్ పల్లి వాసులు

రాజేంద్రనగర్: మే 24: (వార్త మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగిర్ కార్పొరేషన్ మేయర్ లతా ప్రేమ్ గౌడ్ ను శుక్రవారం ఆమె కార్యాలయంలో అత్తాపూర్ ఉప్పరపల్లి కాలనీ వాసులు మల్లేష్ గౌడ్, నర్సింగ్ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆమెకు పుష్పగుచ్ఛనిచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. మేయర్ మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు.



## భూసారం తోనే మేలైన దిగుబడి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 24

భూసారం తోనే మేలైన పంటల దిగుబడి వస్తుందని ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ ప్రతినిధులు పేర్కొన్నారు. రాయికల్ మండల గ్రామాలలో ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ఆధారంగానే రైతులు పంటలకు ఎరువులు వాడాలని కంపెనీ ప్రతినిధులు సూచించారు. నత్రజని,బాస్వరం,పోటాష్ లతో పాటు సూచన పోషకాలను సరైన సమయంలో సరైన మోతాదులో వాడాలని తెలిపారు. ఉత్తమ పోషకాలతో పాటు, ద్వితీయ సూక్ష్మ పోషకాలను తప్పనిసరిగా వాడాలని ఎరిస్ కంపెనీ అభివృద్ధి అధికారులు , సేల్స్ ఆఫీసర్లు సూచించారు. సేంద్రీయ పచ్చి రొట్టె ఎరువులను వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ఎరీస్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళ ఉద్యోగులపై లైంగిక వేధింపుల నివారణకు అంతర్గత ఫిర్యాదుల కమిటీ ఏర్పాటు

మిర్యాలగూడ, మే 24:-( వార్త మిర్రర్) రాష్ట్ర మున్సిపల్ పరిపాలన కమీషనర్ అండ్ డైరెక్టర్ డి . దివ్య ఆదేశాలమేరకు మున్సిపల్ కార్యాలయంలో మహిళల వేధింపుల నివారణకు అంతర్గత ఫిర్యాదుల కమిటీని త్వరలో ఏర్పాటు చేయనున్నట్టు స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎండి. యూసుఫ్ తెలిపారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 29న ఈ మేరకు జారి అయ్యాయని, ఎన్నికలు ఉండటం ఏర్పాటు చేయలేక పోయామని అన్నారు. కార్యాలయంలో పని చేసే సీనియర్ మహిళా ఉద్యోగి, లేక మహిళా ఉద్యోగి లేకుంటే వేరే శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగి అధ్యక్షతన, న్యాయ పరిజ్ఞానం ఉన్న, సామాజిక కార్యకలాపాల్లో అనుభవమున్న ఇద్దరు మహిళలను, మహిళల కోసం పని చేసే ప్రభుత్వేతర స్వచ్ఛంధ సంస్థల నుండి ఒక మహిళను కమిటీలో నియమించేందుకు అన్ని స్థానిక సంస్థల్లో చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారన్నారు. ఈ మేరకు మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. పని చేసే ప్రాంతంలోనే మహిళా ఉద్యోగులపై లైంగిక, ఇతర వేధింపులకు పాల్పడిన వారిపై ఫిర్యాదుల నమోదు చేసి యాక్ట్ 2013 ప్రకారం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారని తెలిపారు. సమస్యల పరిష్కారానికి వార్డు ఆఫీసర్లు మిర్యాలగూడ మున్సిపాల్టీలోని 48 వార్డులలో సమస్యల పరిష్కారానికి 11 మందిని వార్డు ఆఫీసర్లుగా నియమించామని కమీషనర్ తెలిపారు. 8, 9,10, 11, 12 వార్డులకు యుడిఆర్ఐ ఎం.ఎ. రహీంను, 22, 23, 24, 25, 39 వార్డులకు ఎల్జిఇ ఎం.వెంకటేశ్వర్లు, 14, 33, 34, 35, 46 వార్డులకు సిహెచ్.సైదులు, 30, 42, 43, 44, 48 వార్డులకు పి.శ్రీనివాస్, 6, 7, 20, 21 వార్డులకు పి.సరిత, 15,16,17,



37 వార్డులకు కె.పావని? 18, 19, 36, 45 వార్డులకు ఏం. సురేష్, 26, 27, 28, 40 వార్డులకు ఎన్.సంధ్య, 13, 29, 31, 32 వార్డులకు వై.రాధ, 1, 2, 3, 4, 5 వార్డులకు జూనియర్ అసిస్టెంట్ ఎస్.సంగీత్, 38, 41, 47 వార్డులకు జె. ప్రణితలను వార్డు ఆఫీసర్లుగా నియమించామన్నారు. ఆయా వార్డుల్లో ఉన్న డ్రైనేజీ, అక్రమ నిర్మాణాలు, తాగు నీటి, నీటి నిల్వలు తదితర సమస్యలను ప్రతి రోజు తెలుసుకుని నివేదించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. ఆయన వెంట అకౌంటెంట్ డి. కళ్యాణి ఉన్నారు.

# నేరేడు గోమ్ము ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేసిన బిక్కునాయక్

## శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బాలు నాయక్



నేరేడు గోమ్ము మే 24 వార్త మిర్రర్ :నేరేడు గోమ్ము మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడుపుతానని, మండలంలో గ్రామాల అభివృద్ధి తోడ్పడుతానని నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీపీ వాంకుణవత్ బిక్కునాయక్ అన్నారు. శుక్రవారం నాడు దేవరకొండ నియోజకవర్గం నేరేడు గోమ్ము మండల ఎంపీపీగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో నూతన ఎంపీగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వాంకుణవత్ బిక్కు నాయక్,వైస్ ఇస్లావత్ సరోజ లు ప్రమాణ స్వీకారం చేశారు. వారి యొక్క పదవి స్వీకరించిన పత్రాలను ప్రత్యేక అధికారి వారికి అందజేశారు.అనంతరం దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఎంపీపీ బిక్కు నాయక్ వైస్ ఎంపీపీ సరోజ ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఎంపీపీ దిక్కు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బాలు నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



నేరేడు గుమ్మ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిస్తానని ప్రతి గ్రామన్ని అభివృద్ధికి కృషి చేస్తానని వారు తెలియజేశారు. మండలంలో అభివృద్ధి రూపకల్పనకు తోడ్పడుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండలం ఎంపీటీసీ సభ్యులు కోతి యుగంధర్ రెడ్డి, రమేష్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు జానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో మోసపోతే గోస తప్పదు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరిన కేటీఆర్

## కాంగ్రెస్‌కు ఓటుతో పట్టభద్రులు సరైన బుద్ధి చెప్పాలి

దేవరకొండ మే 23 వార్త మిర్రర్ :కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ,ఆరు గ్యారంటీలతో అభూతకల్పనలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. శుక్రవారం నాడు దేవరకొండ పట్టణంలో స్థానిక సాయి గార్డెన్లో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పట్టబదుల సమావేశానికి మాజీమంత్రి కేటీఆర్, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారితోపాటు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో భాగంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విచక్షణతో ఓటెయ్యాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడింట్ కేటీఆర్ అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ అని చెప్పి పచ్చి మోసం చేశాడు అని ధాన్యం బోనస్ విషయంలో కూడా మాట తప్పిండని విమర్శించారు.సన్న ఓడ్లకు మాత్రమే బోనస్ అంటూ అన్ని బోగస్ మాటలు మాట్లాడుతున్నాడని సీఎంపై మండిపడ్డారు. ఇన్ని అబద్ధాలు ఆడుతున్న కాంగ్రెస్‌కు ఓటుతో సరైన బుద్ధి చెప్పాలన్నారు. అలాగే విద్యుత్ కూడా సరిగా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఓట్లప్పుడు మాత్రమే రైతుబంధు ఇస్తుండు, మహిళలకు రూ.2,500 ఇస్తా అని మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు కూడా నిర్లజ్జగా అబద్ధాలు ఆడుతున్నారని ఘాటుగా విమర్శించారు.ఓట్లు వేస్తూ పూటకో మాట..దేవుళ్ల మీద ఓట్లు వేస్తూ రేవంత్ రెడ్డి పూటకో అబద్ధం అడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.



నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఉద్యోగాలు ఇచ్చినం అని అబద్ధాలు అడుతున్నాడు. 30 వేల ఉద్యోగాలు కేసీఆర్ రిక్రూట్మెంట్ చేస్తే వాటికి కాగితాలు పంచుతూ సీఎం అబద్ధాలు అడుతున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి గొప్ప విద్యావంతుడు అతనికి ఓటేస్తే ప్రభుత్వంపై కొట్లాడుతాడని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పచ్చి బ్లాక్ మెయిలర్ అని అతను అబద్ధాలు ఆడే వ్యక్తి. 56 క్రిమినల్ కేసులు ఉన్నాయని గుర్తు చేశారు. అమ్మాయిలు పెట్టిన కేసులే పది దాకా ఉన్నాయి. అతను చేసేవి అన్నీ లంగ పనులేనని ఘాటు విమర్శించారు. అతన్ని చట్టసభల్లోకి రానివ్వకుండా బుద్ధి చెప్పాలన్నారు. జీవో 46 ని రద్దు చేసేందుకు మా ప్రభుత్వంలో అన్నీ సిద్ధం చేసినం. దురదృష్టవశాత్తు అప్పటికే ఎన్నికల కోడ్ వచ్చింది. ప్రాసెస్ అంతా నిలిచిపోయింది. ఇప్పుడు ఆ జీవోను రద్దు చేసేంత వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు కార్యకర్తలు నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## బాల్య మిత్రునికి ఆర్థిక సహాయం చేసిన చిన్ననాటి మిత్రులు

చిట్యాల వార్తా మిర్రర్:నల్గొండ జిల్లా చిట్యాల గ్రామ పరిధిలో ఉన్న ఉరుమడ్ల గ్రామానికి చెందిన జన్నపాల మహేష్ ఈ మధ్యకాలంలో కారు ప్రమాదం సంభవించడంతో హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన స్నేహితుని ఆర్థిక పరిస్థితి తెలుసుకొని అతనితోపాటు చదువుకున్న 2006-2007 పదవ తరగతి మిత్రులు అందరూ కలిసి 23 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమానికి ఉయ్యాల నరేష్ ,ఉయ్యాల లింగ స్వామి , జిట్టగోని వెంకటేష్ , రొయ్య నరేందర్, అంతటి నరేష్, వడ్డేపల్లి నాగరాజు, పాలకురి శ్రీహరి తరిధరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి



కొండ మల్లేపల్లి మే 23 వార్త మిర్రర్ :కొండమల్లేపల్లి- నాగార్జునసాగర్ జాతీయ రహదారిపై చిన్న ఆడిశర్లపల్లి గ్రామం వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన కొండమల్లేపల్లి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దవూర మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన పెరిక శ్రీను కనకయ్య కొండపల్లి నుండి ద్విచక్ర వాహనం యూ టర్న్ తీసుకుంటుండగా అటుగా అతివేగంతో వచ్చిన ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టడంతో పెరిక శీను అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయాలు కావడంతో వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బండి సంజయ్ నల్లగొండ జిల్లా పర్యటన ను విజయవంతం చెయ్యాలి

### బీజేపీ నేత సంజయ్ దాస్ గౌడ్



రేపు శనివారం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ తాజా ఎంపీ బండి సంజయ్ నల్లగొండ జిల్లా పర్యటన ను విజయవంతం చేయాలనీ బీజేపీ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ పిలుపునిచ్చారు వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి ఈనెల 27న జరగనున్న ఉప ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ ఆభర్ది గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మద్ధతిగా ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్ పాల్గొంటారని బిజెపి పార్టీ కార్యకర్తలు,పట్టభద్రులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సంజయ్ దాస్ గౌడ్ కోరారు.



## సర్ధార్ సింగ్ మృతి బాధాకరం దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

నేరేడుగొమ్ము మే 24 వార్త మిర్రర్ :నేరేడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ గ్రామానికి చెందిన కేతావత్ సర్దార్ సింగ్ (ప్రభుత్వ గిరిజన పాఠశాల ప్రిన్సిపాల్) శుక్రవారం నాడు కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి పార్థివదేహానికి నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,భరోసా కల్పించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.వారితో పాటు నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,ఎంపీటీసీ యుగంధర్ రెడ్డి,మాజి ఎంపీటీసీ మురళీ కృష్ణ, సుక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 24 రాయికల్ మండలం మూటపెల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలలో బాగంగా శుక్రవారం పుష్పార్చన, శ్రీచక్ర స్నానం, ప్రత్యేక పూజలు అర్చకులు అరుట్ల పూర్ణచందర్, జక్కపూరి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్, తాజా మాజీ సర్పంచ్, భక్తులు, గ్రామస్తులందరూ పాల్గొన్నారు.రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామం లో శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ అర్చకులు తిరునగిరి వెంకట గోవింద రాజస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఉదయం అన్నదాన కార్యక్రమం సాయంత్రం రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమం జరిపించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, వైస్ ఎంపిపి యాచమనెని మహేశ్వర్ రావు, నూకల గంగాధర్, బోగ రాజశేఖర్, కామని లక్ష్మణ్,గ్రామ యువత, పాల్గొన్నారు



## వడ్డెర సొసైటీ కోసం సేవ చేసిన పలువురికి జ్ఞాపకాలు అందజేత

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 24..... వడ్డెర సమాజం కోసం వివిధ సేవలందించిన పలువురికి శుక్రవారం మానికేశ్వరి నగర్ లో నీ శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపకలను అందజేశారు. ఇటీవల బొడ్రాయి పండుగ, వడ్డెర సొసైటీ భవన ప్రారంభోత్సవం, ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట తదితర కార్యక్రమాలను నిర్వహించడంలో చురుకుగా పనిచేసిన సభ్యులను సొసైటీ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు గండికోట కుమార్ మాట్లాడుతూ కుల సభ్యుల సహకారంతో ఈదమ్మ వారి విగ్రహ ప్రతిష్ట, శ్రీరామ గండికోట వడ్డెర సొసైటీ భవన ప్రారంబొత్సవ%శీ%, బొడ్రాయి పండుగ తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకోవడంలో సభ్యుల పాత్ర ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశేష సేవలు అందించిన గండికోట నరసింహ, జి.రాము, జి.నవీన్ లను వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గండికోట ఉపాధ్యక్షులు గండికోట శ్రీనివాస్, కార్యదర్శి కిరణ్ తో పాటు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేశ్వర్లు



దేవరకొండ మే 24 వార్త మిర్రర్ :ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు భారీ మెజార్టీతో గెలిపించాలని వంగూరి వెంకటేశ్వర్లు పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ....ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలిపించడం వల్ల విద్యావంతులు నిరుద్యోగులు ప్రజల పక్షాన కాక తెలంగాణలో సబ్బండ వర్గాల ప్రక్షాన ప్రశ్నించడాన్ని పోరాడటనికి మండలికి పంపిం చినట్లు అవుతుంది అని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభత్వం పదేళ్లు విద్యార్థి ,నిరుద్యోగులను మోసం చేసి, ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చినట్టే ఇచ్చి లీకేజీలు, స్కాములు చేసి నిరుద్యోగులను ఇబ్బంది పెట్టింది. ప్రతి ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న బీజేపీ పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు.బీజేపీ, బీఆర్ఎస్ లు పట్టభద్రులను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు.ప్రశ్నించే గొంతుక, నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి, గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలును ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నికార్సైన జర్నలిస్టుగా పేరుందిన తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.



## కంచర్ల మానస ట్రస్ట్ఆధ్వర్యంలో పండ్లు బిస్కెట్లు పంపిణీ

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల జడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదిగిరి గౌడ్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్ ,యూత్ అధ్యక్షుడు కొత్త లింగస్వామి నల్లగొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఉన్న ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలోజరుగుతున్న ఉచిత హాకీశిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని విద్యార్థులకు పండ్లు మరియు బిస్కెట్లు తదితర ఆహారాన్ని పంపిణీ చేసి విద్యార్థులకు క్రీడల పట్ల కలిగే ప్రయోజనాలు తెలియజేశారు ఈ సందర్భంగా సుంకరి ధనమ్మయాదగిరి గౌడ్ గారు మాట్లాడుతూ మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని క్రీడాల వల్ల స్నేహభావాన్ని సామాజిక సుహాసాన్ని ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హాకీ క్రీడా కోచ్ గంగపురం రాము వ్యాయామ ఉపాధ్యాయుడు కొండ పరమేష్ హాకీ జాతీయ క్రీడాకారిణి మర్రి కల్పన మాజీ వార్డ్ మెంబర్ ఉయ్యాల లింగస్వామి,ఎదనపురి సంతు,ఉయ్యాల చిన్న ,బత్తుల శేఖర్,బత్తుల వంశీ,ఆనగంటి నరేష్,దండంపెల్లి శివ ప్రకాష్ గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని హాకీ శిక్ష కేంద్రాన్ని ప్రోత్సహించుకుంటూ వచ్చారు



## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలుపుకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన నేతలు

మిర్యాలగూడ? మే 24:-( వార్త మిర్రర్) ఈ నెల 27 జరిగే వరంగల్- ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో భాగంగా ఈరోజు మిర్యాలగూడ పట్టణం, రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు వార్డ్ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జిలు, వార్డ్ అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మహమ్మద్ ఇంతియాజ్ అలీ, యువనేత నల్లమోతు సిద్దార్థ, ఉద్యమ నాయకులు అన్నభీమోజు నాగార్జునచారీ మాట్లాడుతూ తమతమ వార్డులో ఉన్న పట్టభద్రులను వ్యక్తిగతంగా కలిసి, ఓటు విధానాన్ని వివరించాలని, అందుబాటులో లేని ఓటర్లను గుర్తించి వారిని సంప్రదించి వారి మొదటి ప్రాధాన్యత ఓటు రాకేష్ రెడ్డికి వేసి ఆశీర్వదించాలని కోరాలన్నారు, అన్నీ పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ఓటింగ్ జరిగేలా చూడాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.

## తెలంగాణ లీగల్ సెల్ స్టేట్ జాయింట్ కన్వీనర్ గా ఈశ్వర్ గౌడ్ ఎన్నిక



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 24 హైదరాబాద్ గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ స్టేట్ లీగల్ ఛైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ పాల్గొనడం జరిగింది. తదానంతరం మాట్లాడుతూ తెలంగాణ లీగల్ సెల్ స్టేట్ జాయింట్ కన్వీనర్ గా తూర్పునూరి ఈశ్వర్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ స్టేట్ లీగల్ ఛైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈశ్వర్ గౌడ్ ఎన్నిక పట్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.



## చేవెళ్ల ఎంపీగా రంజిత్ రెడ్డి గెలవాలని భద్రాచలంలో ప్రత్యేక పూజలు చేసిన యూత్ లీడర్ రఘునందన్ రెడ్డి

శంకర్‌పల్లి: మే 24: (వార్త మిర్రర్): చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా గెలవాలని శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు రఘునందన్ రెడ్డి భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీగా రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో శ్రీరాములోరీ దయతో గెలిచి, రెండోసారి పార్లమెంటుకు వెళ్తారని ధీమా వ్యక్తం చేశారు.



## మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మున్సిపాలిటీ 12వ వార్డుకు చెందిన ఆవుల శ్రీశైలం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు విషయం తెలుసుకున్న నకరికల్లు ఎమ్మెల్యే వేముల వీరేశం వారి నివాసానికి వచ్చి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జడల చిన్న మల్లయ్య, ఎద్దులపురి కృష్ణ, మారగోని ఆంజనేయులు, పోకల దేవదాసు, జిట్ట చంద్ర కాంత్,ఏరుపుల పరమేష్, కొసనం అశోక్ , కళ్ళెం నరసింహ, సలరాజు తదితరులు పాల్గొన్నారు



## ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ గా బర్లమంగ జగదీష్

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 24ఇబ్రహీంపట్నం మున్సిపల్ వైస్ ఛైర్మన్ గా బర్ల మంగా జగదీష్ యాదవ్ శుక్రవారం పురపాలక సంఘం కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్డీఓ అనంతరెడ్డి మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్పర్సన్, పాలకవర్గం సభ్యుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. హాజరైన పలువురు బర్ల మంగా జగదీష్ యాదవ్ ను సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బర్లమంగా మాట్లాడుతూ వైస్ ఛైర్మన్ పదవితో నాకు మరింత బాధ్యత పెరిగిందని, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# జూన్ 9న విశాఖలో జగన్ ప్రమాణ స్వీకారం ఫిక్స్ - బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం వార్త మిర్రర్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జూన్ 9న మరోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. జూన్ 4న వెల్లడికాబోయే ఫలితాల్లో వైసీపీ అధికారంలోకి వస్తుందని తాము విశ్వాసంతో ఉన్నామని అన్నారు. విజయనగరంలో బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్లుగా ప్రజలతో ముఖ్యమంత్రి జగన్ ప్రజలతో మమేకమయ్యారని.. ప్రజా అవసరాలకు తగ్గట్లుగా ఆయన పాలన చేపట్టారని అన్నారు. జగన్ తీసుకున్న సామాన్య పౌరుడు ఆర్థికంగా ఎదిగేలా తీసుకున్నామని అన్నారు. సామాన్యులకు పూర్వం నుంచి అందుతూ వస్తున్న సేవల విషయంలో సీఎం జగన్ సంచలన మార్పులు తీసుకొచ్చారని అన్నారు. విద్య, వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారని అన్నారు. ఇలాంటి విధానాలు ప్రభుత్వం మారితే పోతాయని బొత్స అన్నారు. తన సొంత నియోజకవర్గం ఉన్న విజయనగరం జిల్లాలో ఉన్న 9 స్థానాల్లోనూ గడిచిన ఎన్నికల్లో వైసీపీకి పట్టం కట్టారని అన్నారు. అదే తరహాలో ఈ సారి పట్టం కడతారని విశ్వాసంతో ఉన్నట్లుగా బొత్స సత్యనారాయణ నమ్మకం వ్యక్తం చేశారు. ఆ జిల్లాలో తాము అనుకున్న దాని కంటే రెండు శాతం ఎక్కువగా పోలింగ్ జరిగిందని అన్నారు. ఇంకా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రజలకు గుమ్మం ముందుకే పాలన తీసుకువచ్చామని చెప్పారు. అందుకే వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చామని.. దానికి చాలా మంచి పేరు వచ్చింది. ఇక్కడి పరిస్థితులను చూసి చాలా రాష్ట్రాల వాలంటీర్ వ్యవస్థను అమలు చేయడానికి రెడీగా ఉన్నాయని అన్నారు. ఇక అన్ని పథకాలపై ఆరోపించడం టీడీపీకి అలవాటే అని.. విశాఖపట్నంలో కొంత మంది మీద దాడి జరిగితే దానికి రాజకీయ రంగు పులుమారని విమర్శించారు. కూటమి నేతలు ఎక్కువగా పోటీ చేసిన ఆ నాలుగు జిల్లాల్లోనే ఎస్పీ స్థాయి అధికారులను బదిలీ చేశారని గుర్తు చేశారు. దానికి కారణం వారు చేసిన ఘటనలే అని అన్నారు. తమ నాయకుడు సీఎం జగన్ విదేశాలకు వెళ్తున్నట్లుగా చెప్పి.. వెళ్లారని.. కానీ చంద్రబాబు, లోకేశ్ మాత్రం ఎవరికీ చెప్పకుండానే అమెరికా వెళ్లారని విమర్శించారు. విజయనగరంలో ఉన్న 9 నియోజకవర్గాలకు తొమ్మిది స్థానాలు గెలుస్తామని అలాగే రాష్ట్రంలో 175 కి 175 స్థానాలు గెలుస్తామని బొత్స సత్యనారాయణ అన్నారు.

## ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

### నారాయణపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిపట్టపద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న కు మద్దతుగా నల్లగొండ, ఖమ్మం ,వరంగల్, పట్టబద్రుల ఎన్నిక, అట్టడుగు వర్గాల నుంచి కష్టసుఖాలు తెలుసుకున్న వ్యక్తిగా ఒక బహుజన బీసీ బిడ్డగా, ప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించి, ఉద్యోగ, నిరుద్యోగుల , సమస్యపై పోరాటం చేసే వ్యక్తిగా చట్టసభల్లోకి పంపించాలని, మల్లన్న గెలిస్తే మన సమస్యలు పరిష్కారం అవుతాయని, అన్నారు ఏపూరి సతీష్, గతంలో జీవో నెంబర్ 46 పైన మల్లన్న ఎన్నో పోరాటాలు చేశారు, ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా మల్లన్న నిరుద్యోగులకు ,హామీ ఇవ్వడం జరిగింది, దిక్కులేని బాధితులకు అండగా నిలబడి, కరోనా టైంలో తన మానవత్వాన్ని చాటుకున్న వ్యక్తి మల్లన్న కాబట్టి అత్యధిక మెజార్టీతో మల్లన్న ని గెలిపించాలని కోరారు సంస్థాన్ నారాయణపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి చోరి

### - 50,000 విలువగల వంట సామాగ్రి

### -ఏపూరు ప్రభుత్వ పాఠశాలలో సంఘటన



చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం ఏపూరు గ్రామంలో గల ప్రభుత్వం పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు వంట సామాగ్రి ని దొంగతనం చేశారు. వంట సామాగ్రి యొక్క విలువ యాభై వేలు ఉంటుందో అని పాఠశాల యజమాన్యం తెలిపింది వివరాల్లోకి వెళితే పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి పాఠశాలలో పుస్తకాలను భద్రపరిచేందుకు వచ్చి చూస్తే సరికి పాఠశాల యొక్క గేటు తాళాన్ని పగలగొట్టడంతోపాటు లోపల ఉన్న వంట సామాగ్రి భద్రపరచిన రూమ్ తాళాలు కూడా పగలగొట్టి ఉండడంతో ఆందోళనతో ఆయన లోపలికి వెళ్లి చూడగా వంట సామాగ్రి కనిపించలేదు.. వంట సామాగ్రి ఉన్న రూంలో నాలుగు బీర్ సీసాలు ఉన్నాయి హెచ్ఎం వెంటనే ఆ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు విషయాన్ని చెప్పగానే పాఠశాలకు వచ్చి దొంగతనం జరిగిన రూమ్ ని పరిశీలించారు ఈ సంఘటన పై చిట్యాల పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది



## శ్రీ హనుమాన్ వెటర్నరీ మెడికల్ షాప్ ను ప్రారంభం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

చింతపల్లి, వార్తమిర్రర్ మే 24 చింతపల్లి మండల కేంద్రంలో శ్రీ హనుమాన్ వెటర్నరీ మెడికల్ షాప్ ను ప్రారంభించి, షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. అనంతరం షాపు యజమాని ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపీటీసీలు సదానందం, యుగేంధర్ రెడ్డి, రియాజ్ పాష, కొప్పుల శీను తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ ప్రసారంలో అంతరాయం ఇబ్రహీంపట్నం విద్యుత్ ఏఈ శ్రీనివాసరావు

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 24విద్యుత్ వినియోగదారులు నేడు 25 శుక్రవారం చెట్టు కొమ్మల తొలగించు కార్యక్రమం ఉండటం వలన సీతారాంపేట ఫీడర్, అంబేద్కర్ నగర్ ఫీడర్ కింద ఉన్నటువంటి వ్యవసాయ విద్యుత్ మోటార్లకు , సహారా వాటర్ ఫిల్టర్ వివేకానంద కాలనీ, సిరిపురం కాలనీ, చైతన్య నగర్ ,భాగ్యనగర్ కాలనీ, సీతారాంపేట్ గ్రామము, ఆర్కేడ్, అంబేద్కర్ నగర్, పీర్జాద్ మహల్, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతున్నదని, ఇబ్రహీం పట్నం ఏఇ తెలిపారు. 11 కెవి ఆక్టోపస్ ఫీడర్ మీదఉన్న టువంటి వినోబా నగర్,ఎన్ ఎస్ జి, ఆక్టోపస్, మూడవ బెటాలియన్, సోషల్ వెల్ఫేర్ స్కూల్, దివ్య టెక్స్ టైల్ మొదలగు ఇం డస్ట్రీస్ కి విద్యుత్తు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిలిపివేయడం జరుగుచున్నది. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సంస్థ సిబ్బందికిసహకరించగలరని, ఇబ్రహీంపట్నం విద్యుత్తు ఏఇ శ్రీనివాసరావు తెలిపారు.



## నూతన చట్టాలపై గురు నానక్ కాలేజ్ లో అవగాహన

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 24 ఇబ్రహీంపట్నం పరిధిలోని గురునానక్ కాలేజీలో శుక్రవారం నూతన చట్టాలపై మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి పలువురు పోలీస్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం అడిషనల్ డీజీపీ సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం ఏసీబీ కేపీవి రాజు, ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ, బాలాపూర్ సిఐ భూపతి తదితరు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.



## స్టీల్ ప్లాంట్ ప్రాంతీయ పార్టీలైన వైసీపీ టీడీపీ జనసేన పార్టీలు మోడీకి వత్తాసు పలకడం ఆంధ్రప్రదేశ్ కు ద్రోహం చేసినట్టే

విశాఖపట్నం వార్త మిర్రర్ స్టీల్ ప్లాంట్ ఉద్యమం జివిఎంసి ఎదురుగా మొదలుపెట్టి నిన్నటికి 1227 రోజులు అయింది ఈరోజు1228వ రోజు జగదాంబ జాన్ ఈరోజు . నర్సింగరావు అధ్యక్షతన . రాజు ఆధ్వర్యంల దీక్షలో పాల్గొంది. ఈ కార్యక్రమంలో జోన్ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ మొండి వైఖరికి ఇదే తార్కాణం దేశానికి ఆదాయాన్ని తీసుకువచ్చే ప్రభుత్వ రంగ సంస్థలను వారి అన్యాయులకి హేయమన చర్యని దేశద్రోహం అని ప్రజా సంఘాలు కార్మికులు గొంతెత్తి మాట్లాడిన ప్రభుత్వాలు చలించకపోవడం ప్రాంతీయ పార్టీలైన వైసీపీ టీడీపీ జనసేన పార్టీలు మోడీకి వత్తాసు పలకడం ఆంధ్రప్రదేశ్ కు ద్రోహం చేసినట్టే అని తెలియజేశారు ఆదినారాయణ (బాబా ) నాగరాజు, దాసరి అప్పారావు( రైల్వే స్టేషన్) కలుదాస్ %ూ% రవికుమార్ మోహనరావు. పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.




## 26న ఫౌండేషన్ కోర్సుల స్కాలర్షిప్ టెస్ట్

విశాఖపట్నం వార్త మిర్రర్ ఈనెల 26వ తేదీన ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ 'ఇనిస్టెంట్ అడ్మిషన్ కం స్కాలర్షిప్ టెస్ట్' ను ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు ఆకాష్ విద్యాసంస్థల కేంద్రాలలో నిర్వహిస్తున్నట్టు ఆకాష్ సౌత్ ఇండియా చీఫ్ ఎకడమిక్ బిజినెస్ హెడ్ ధీరజ్ కుమార్ మిశ్రా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం ద్వారకా నగర్ ఆకాష్ మెయిన్ బ్రాంచ్ లో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాదాపు నాలుగు లక్షల మందికి పైగా ఆకాష్ విద్యాసంస్థలలో కోర్సులో చేరి అత్యుత్తమ ఫలితాలు సాధించారని వెల్లడించారు. విశాఖలోని తమ మెయిన్ బ్రాంచ్ ద్వారకానగర్ సహా గాజువాక, మధురవాడలో కూడా ఈ పరీక్ష 26వ తేదీ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎనిమిదో తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులు ఇంటర్ పూర్తయి నీట్ జేఈఈ లలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా పొందే పోటీ పరీక్షలకు హాజరయ్యే లాంగ్ టర్మ్ విద్యార్థులు పోటీ పరీక్షలో పాల్గొని 90 శాతం వరకు ఫీజులో రాయితీ పొందవచ్చును అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు ఉత్తమ ర్యాంకులు సాధించే స్థితిలో ఆకాష్ తో తమ ప్రయాణం సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ మూర్తి , అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, బ్రాంచ్ హెడ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి మే 24

ఇబ్రహీంపట్నం మండలం శేరిగూడ శ్రీఇందు కాలేజ్ ముందు అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలని సిపిఎం పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో చేయడం జరిగింది.

# ఎన్‌టీపీసీ లాభం 6,490 కోట్లు

న్యూఢిల్లీ, మే 24: విద్యుత్ ఉత్పత్తిలో అగ్రగామి సంస్థయైన ఎన్‌టీపీసీ..గత త్రైమాసికానికిగాను రూ.6,490.05 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.4,871.55 కోట్ల లాభంతో పోలిస్తే 33 శాతం ఎగబాకింది. ఏడాది క్రితం రూ.44,744.96 కోట్ల ఆదాయాన్ని ఆర్జించిన సంస్థ..గత త్రైమాసికానికిగాను రూ.48,816.55 కోట్లకు ఎగబాకింది. మరోవైపు, రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.3.25 తుది డివిడెండ్‌ను బోర్డు ప్రకటించింది. తొలి విడుత ప్రకటించిన రూ.2.25 డివిడెండ్‌తోపాటు రెండోసారి ప్రకటించిన రూ.2.25 డివిడెండ్లు ప్రకటించిన విషయం తెలిసిందే. గడిచిన ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో మొత్తంగా 93.387 బిలియన్ యూనిట్ల(బీయూ) విద్యుత్‌ను ఉత్పత్తి చేసింది.



# నేపాల్‌లో నిలిచిన ఇంటర్నెట్ సేవలు..

నేపాల్ ప్రైవేట్ ఇంటర్నెట్ ప్రొవైడర్లు భారతీయ కంపెనీలకు చెల్లింపులు చేయకపోవడంతో ఇంటర్నెట్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. నేపాల్‌కు చెందిన అప్‌స్ట్రీమ్ భాగస్వాములు బకాయిలు చెల్లించకపోవడంతో ఈ పరిస్థితులు నెలకొన్నట్లు నేపాల్ ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్స్ అసోసియేషన్ (ఇస్పాన్) తెలిపింది. నేపాల్‌లోని ప్రైవేట్ ఇంటర్నెట్ కంపెనీలు గురువారం రాత్రి తమ సేవలను నిలిపేసినట్లు ఇస్పాన్ పేర్కొంది. ఇంటర్నెట్ మానిటర్ సంస్థ నెట్‌బ్లాక్స్ విడుదల చేసిన డేటా ప్రకారం..18 నేపాలీ ఇంటర్నెట్ ప్రొవైడర్లు ఐదు గంటలపాటు సర్వీసులను తగ్గించినట్లు, అందులో కొన్ని బ్యాండ్ విడ్త్‌ను పూర్తిగా తగ్గించినట్లు తేలింది. ఇంటర్నెట్ అంతరాయం కొనసాగవచ్చని, ఈ అంశం తమ పరిధిలో లేదని ఇస్పాన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సువాష్ ఖడ్కా తెలిపారు. ప్రస్తుతం ఇంటర్నెట్ సేవలకు అధికప్రాధాన్యం ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక బ్రాడ్‌బ్యాండ్ ప్రొవైడర్లు భారతీయ కంపెనీలకు సుమారు మూడు బిలియన్ నేపాలీ రూపాయలు (రూ.187 కోట్లు) బకాయిపడ్డారు. అయితే బయటిదేశాలకు డబ్బు బదిలీ చేయడానికి అక్కడి ప్రభుత్వం అనుమతించడం లేదు. ఇంటర్నెట్ ప్రొవైడర్లు పాత బకాయిలు చెల్లిస్తేనే సర్వీసులు అందిస్తామని కంపెనీలు చెబుతున్నాయి. కొంతకాలంగా ఈ సమస్య పరిష్కారం కాకపోవడంతో ఇటీవల ఇంటర్నెట్ సర్వీసులు నిలిపేసినట్లు తెలిసింది. నేపాల్ టెలికమ్యూనికేషన్స్ అథారిటీ లెక్కల ప్రకారం ప్రైవేట్ ఇంటర్నెట్ కంపెనీలకు 10 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్లున్నారని సమాచారం.



# ఎడారి దేశంలో మళ్లీ వర్షం.. విమాన సర్వీసులు రద్దు

ఎడారి దేశం దుబాయ్‌లో ఇటీవల భారీ వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే. యూఏఈలో గురువారం మళ్లీ వర్షాలు మొదలయ్యాయి. దుబాయ్ వాతావరణ శాఖ శుక్రవారం ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. దాంతో అనేక విమాన సర్వీసులు రద్దయ్యాయి. దుబాయ్‌లో బస్సు సర్వీసులను కూడా నిలిపేస్తున్నట్లు అక్కడి అధికారులు తెలిపారు.ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. దుబాయ్, షార్జా, రస్ అల్ ఖైమా, అబుదాబి అంతటా ఇండిగో, విస్తారా, స్పైస్‌జెట్ వంటి విమాన సర్వీసుల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ముందే నివేదించాయి. 'ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా దుబాయ్, అబుదాబి, షార్జాలలో విమాన సర్వీసుల్లో మార్పులుంటాయి. వర్షాల కారణంగా స్థానికంగా రోడ్డు ప్రయాణాల్లో అవాంతరాలు కలుగొచ్చు. అందుకు తగ్గట్టుగా ప్రయాణికులు సిద్ధంకావాలి' అని ఇండిగో ఎయిర్‌లైన్ తన ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో పోస్ట్ చేసింది. రోజునే దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌లు స్థానిక విమానయాన సంస్థలతోపాటు ప్రయాణికులకు సలహాలు జారీ చేశాయి. అక్కడి జాతీయ దినపత్రిక ఖలీజ్ టైమ్స్ కథనాల ప్రకారం..గురువారం రాత్రి దుబాయ్‌కి వెళ్లే ఐదు ఇన్‌బౌండ్ విమానాలను దారి మళ్లించగా, తొమ్మిది అరైవల్, నాలుగు అవుట్‌బౌండ్ సర్వీసులను రద్దు చేసినట్లు తెలిసింది.

# టిజన్ ఘాటు ప్రశ్న.. ఆనంద్ మహీంద్రా దీటు సమాధానం

సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే 'ఆనంద్ మహీంద్రా'.. ఇటీవల తన ఎక్స్ (ట్విటర్) ఖాతాలో పోస్ట్ చేశారు. దీనిపైన ఒక నెటిజన్ స్పందిస్తూ మహీంద్రా కార్లు అంతర్జాతీయ బ్రాండ్లతో పోటీపడలేవని ఘాటుగా వ్యాఖ్యానించారు. దీనికి ఆనంద్ మహీంద్రా రిప్లై కూడా ఇచ్చారు.ఇటీవల మార్కెట్లో లాంచ్ అయిన మహీంద్రా XUV 3XO కారును ఆనంద్ మహీంద్రా తన ఫాలోవర్లకు షేర్ చేశారు. ఈ వీడియోపైన ఘాటుగా వ్యాఖ్యానించిన వ్యక్తికి ఆనంద్ మహీంద్రా తనదైన శైలిలో సమాధానం ఇస్తూ.. మీ సందేహానికి ధన్యవాదాలు, ఇలాంటివి మాలో ఇంకా కసిని పెంచుతాయని అన్నారు. 1991లో నేను కంపెనీకి చేరినప్పుడు సరిగ్గా ఇలాగే అన్నారు. కార్ల తయారీ రంగంలో తప్పుకోవాలని అంతర్జాతీయ సంస్థలు సూచించాయి. కానీ అవన్నీ తట్టుకుని నిలబడగలిగాము. వచ్చే వందేళ్ల తరువాత కూడా మా బ్రాండ్ ఉండాలని కోరుకుంటున్నాము.

# అమ్ముడుపోని లక్షలాది ఇళ్లు.. చైనా కీలక ప్రతిపాదన!

రియల్ ఎస్టేట్ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న చైనా.. పరిస్థితిని గట్టెక్కించడానికి కీలక ఆలోచన చేస్తోంది. దేశంలోని స్థానిక ప్రభుత్వాలతో కలిసి లక్షల కొద్దీ అమ్ముడుపోని ఇళ్లను కొనుగోలు చేయాలనే ప్రతిపాదనను పరిశీలిస్తోందని బ్లూమ్‌బర్గ్ నివేదించింది. ప్రాథమిక ప్రణాళికపై స్టేట్ కౌన్సిల్ పలు ప్రావిన్సులు, ప్రభుత్వ సంస్థల నుంచి అభిప్రాయాన్ని కోరుతోంది. రాష్ట్ర నిధుల సహాయంతో అదనపు హౌసింగ్ ఇన్వెంటరీని క్లియర్ చేయడానికి చైనా ఇప్పటికే అనేక పైలట్ ప్రోగ్రామ్‌లతో ప్రయోగాలు చేసింది. అమ్ముడుపోని ఇళ్లను ప్రభుత్వాలు కొనుగోలు చేసే తాజా ప్రణాళికను అతిపెద్ద ప్రయత్నంగా భావిస్తున్నారు. ప్రణాళికలో భాగంగా కష్టాల్లో ఉన్న డెవలపర్‌ల నుంచి అమ్ముడుపోని ఇళ్లను అమ్మించేందుకు ప్రభుత్వ సంస్థలు సహాయం చేస్తాయి. బ్యాంకుల రుణాల ద్వారా భారీ తగ్గింపులతో ఆ ఇళ్లను కొనుగోలుదారులకు అందిస్తాయి. ప్రణాళిక, దాని సాధ్యాసాధ్యాల వివరాలను అధికారులు ఇంకా చర్చిస్తున్నారు. చైనా ప్రభుత్వ పెద్దలు ఈ నిర్ణయంపై ముందుకు వెళ్లాలనుకుంటే అది ఖరారు కావడానికి కొన్ని నెలలు పట్టవచ్చని తెలుస్తోంది. అయితే దీనిపై చైనా గృహనిర్మాణ మంత్రిత్వ శాఖ అధికారికంగా స్పందించలేదు. ఈ ఏడాది మొదటి నాలుగు నెలల్లో చైనాలో గృహాల విక్రయాలు దాదాపు 47 శాతం క్షీణించాయి. అమ్ముడుపోని ఇళ్ల జాబితా ఎనిమిదేళ్ల గరిష్ట స్థాయికి చేరుకుంది. దీంతో ఈ రంగంలోని దాదాపు అర కోటి మంది నిరుద్యోగం బారినపడే ప్రమాదకర



పరిస్థితులు ఏర్పడ్డాయి. రియల్ ఎస్టేట్ సంక్షోభాన్ని తగ్గించడానికి కొత్త విధానాలను అన్వేషిస్తామని ఏప్రిల్ 30న పాలక కమ్యూనిస్ట్ పార్టీ హామీ ఇచ్చిన తర్వాత పెట్టుబడిదారులు ప్రభుత్వ తదుపరి కదలికల కోసం ఎదురుచూస్తున్నారు.

# బ్రిటన్ రాజు చార్లెస్ ఆస్తుల కంటే ప్రధాని రిషి సునాక్ దంపతుల ఆస్తులే ఎక్కువట..!

బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఆయన సతీమణి అక్షతామూర్తిల ఆస్తులు ఇటీవల గణనీయంగా పెరిగినట్లు ఓ తాజా నివేదిక వెల్లడించింది. వీరి ఆస్తులు బ్రిటన్ రాజు చార్లెస్ కంటే ఎక్కువని తెలిపింది. రెండేళ్ల క్రితం సండే టైమ్స్ సంపన్నుల జాబితాలో చోటు దక్కించుకున్న సునాక్ దంపతులు.. గతేడాది 275వ స్థానంలో నిలిచారు. తాజాగా వెల్లడైన జాబితాలో సునాక్ దంపతులు 245వ స్థానంలో నిలవగా.. కింగ్ చార్లెస్ మాత్రం 258వ స్థానంలో ఉండటం గమనార్హం. బ్రిటన్‌లో నివసిస్తున్న తొలి వెయ్యి మంది సంపన్నులు/కుటుంబాల సంపదను అంచనా వేస్తూ సండే టైమ్స్ తాజా జాబితాను విడుదల చేసింది. కింగ్ చార్లెస్ సంపద గత ఏడాది కాలంలో 600 మిలియన్ పౌండ్ల నుంచి 610 మిలియన్ పౌండ్లకు చేరుకుంది. సునాక్ దంపతుల సంపద మాత్రం 529 మిలియన్ పౌండ్ల నుంచి 651 మిలియన్ పౌండ్లకు పెరిగింది. అయితే రాజ కుటుంబ సంపదను కచ్చితంగా అంచనా వేయడం కష్టమేనని



తాజా నివేదిక పేర్కొంది. వారికి ఎన్నో ఎస్టేట్‌లు, ప్యాలెస్‌లు ఉన్నాయని, వాటి విలువ కొన్ని బిలియన్ పౌండ్లుగా ఉంటుందని అంచనా వేసింది. సునాక్ దంపతుల మొత్తం సంపద ఏడాది కాలంలోనే 120 మిలియన్ పౌండ్లు పెరిగినట్లు తాజా నివేదిక వెల్లడించింది.2022-23లో రిషి సునాక్ సుమారు రూ.23 కోట్లు (2.2 మిలియన్ పౌండ్లు) సంపాదించగా, ఆయన సతీమణి అక్షతామూర్తి డివెడెండ్ల రూపంలో ఏకంగా రూ.137 కోట్లు (13 మిలియన్ పౌండ్లు) అందుకున్నారు. వీరి ఆస్తిలో సింహభాగం అక్షతామూర్తికి ఇన్ఫోసిస్‌లో ఉన్న షేర్లే కావడంతో ఇది గణనీయంగా పెరిగినట్లు తెలుస్తోంది.

# రెడ్‌మీ నోట్ 13 సిరీస్ ఫోన్లపై డిస్కౌంట్లు..

ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రెడ్‌మీ గత జనవరిలో రెడ్‌మీ నోట్ 13 5జీ సిరీస్ ఫోన్లను ఆవిష్కరించింది. వాటిల్లో రెడ్‌మీ నోట్ 13 5జీ, రెడ్‌మీ నోట్ 13ప్రో 5జీ, రెడ్‌మీ నోట్ 13ప్రోం 5జీ ఫోన్లు ఉన్నాయి. ఈ ఫోన్లు 6.67 అంగుళాల ఫుల్ హెచ్డీం అమోలెడ్ డిస్ ప్లే, 16-మెగా పిక్సెల్ సెల్ఫీ కెమెరాలు ఉన్నాయి. ఈ ఫోన్లు ఆండ్రాయిడ్ 13 బేస్డ్ ఎంఐయూఐ 14 ఔటాఫ్ బాక్స్ వర్షన్ పై పని చేస్తాయి. మూడు రంగులు, మూడు ర్యామ్ %-% మూడు స్టోరేజీ వేరియంట్లలో లభిస్తాయి. అయితే ఇప్పుడు రెడ్‌మీ తన రెడ్‌మీ నోట్ 13 సిరీస్ ఫోన్లను డిస్కౌంట్ ధరలకు అందిస్తోంది. రెడ్‌మీ నోట్ 13 5జీ ఫోన్ 6జీబీ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.17,999, 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.19,999, 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.21,999లకు ఆవిష్కరించింది. అమెజాన్‌లో ఇప్పుడు డిస్కౌంట్ ధరలపై 6జీబీ ఆప్షన్ రూ.16,999, 8జీబీ ర్యామ్ ఆప్షన్ రూ.18,999, 12 జీబీ ర్యామ్ ఆప్షన్ రూ.20,999లకు లభిస్తాయి.రెడ్‌మీ నోట్ 13 ప్రో 5జీ ఫోన్ 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.25,999, 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.27,999, 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.29,999లకు ఆవిష్కరించింది. ఇప్పుడు 6జీబీ ర్యామ్ ఆప్షన్ రూ.24,999, 8జీబీ ర్యామ్ ఆప్షన్ రూ.26,999, 12 జీబీ ర్యామ్ ఆప్షన్ రూ.28,999లకు లభిస్తాయి.టాప్ హై ఎండ్ ఫోన్ రెడ్‌మీ నోట్ 13 ప్రో ం 5జీ ఫోన్ 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.31,999, 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.33,999, 12జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.35,999లకు ఆవిష్కరించింది. 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.30,999, 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.32,999, 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.34,999లకు లభిస్తాయి.



**ఇవీ స్పెషిఫికేషన్స్..**

రెడ్‌మీ నోట్ 13 5జీ ఫోన్ 6ఎన్ఎం మీడియాటెక్ డైమెన్సిటీ 6080 ఎస్వోసీ చిప్‌సెట్, 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.67 అంగుళాల అమోలెడ్ డిస్ ప్లే, 108 మెగా పిక్సెల్స్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 2-మెగా పిక్సెల్ డెప్త్ సెన్సర్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్ కెమెరా, 33వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ కలిగి ఉంటుంది. ఆండ్రాయిడ్ 13 బేస్డ్ ఎంఐయూఐ 14 ఓఎస్ పై పని చేస్తుంది. రెడ్‌మీ నోట్ 13 5జీ ఫోన్‌లో మాదిరే రెడ్‌మీ నోట్ 13 ప్రో 5జీ, రెడ్‌మీ నోట్ 13 ప్రోం 5జీ ఫోన్లలోనూ డిస్ ప్లే, ఓఎస్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కెమెరా ఫీచర్లు ఒకటే. రెడ్‌మీ నోట్ 13 ప్రో 5జీ ఫోన్ క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 7ఎస్ జెన్ 2 ఎస్వోసీ చిప్ సెట్, రెడ్‌మీ నోట్ 13 ప్రోం 5జీ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7200 అల్ట్రా ఎస్వోసీ చిప్‌సెట్ కలిగి ఉంటాయి. రెడ్‌మీ నోట్ 13 ప్రో 5జీ ఫోన్ 67 వాట్ల చార్జింగ్ మద్దతుతో 5100 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, రెడ్‌మీ నోట్ 13ప్రో ం 5జీ ఫోన్ 120 వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది.

# పెద్ద బ్యాటరీతో కియా ఈవీ6 ఫేస్‌లిఫ్ట్..

## త్వరలో గ్లోబల్ మార్కెట్లలో ఆవిష్కరణ..?!

దక్షిణ కొరియా ఆటో మేజర్ కియా ఇండియా తన 'ఈవీ6 ఫేస్‌లిఫ్ట్ (%జుఎ6 ఝుఎవశ్రీఅట్%)' ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కారును త్వరలో అప్ డేట్ చేసేందుకు రంగం సిద్ధం చేసింది. 2025 ఈవీ6 ఎస్‌యూవీ ఎలక్ట్రిక్ కారును గ్లోబల్ మార్కెట్లలో కొన్ని వారాల్లో ఆవిష్కరించనున్నది. ఈవీ6 ఎస్‌యూవీలో డ్రైవింగ్ రేంజ్ పెంచడానికి భారీ బ్యాటరీ ప్యాక్‌తోపాటు పలు ఫీచర్లు జత చేసినట్లు తెలుస్తున్నది. ఫ్రంట్, రేర్‌పై కంపెనీ కారు మోడల్ పాక్షిక వివరాలు ఉంటాయని తెలుస్తున్నది. హెడ్ లైట్, టెయిల్ లైట్ కొత్తగా అప్ డేట్ చేశారు. కొత్తగా 'స్టార్ మ్యాప్ సిగ్నేచర్ లైటింగ్'తోపాటు హెడ్ లైట్ యూనిట్ చుట్టూ రాప్ అరౌండ్ ఎలిమెంట్‌తోపాటు ఎల్‌ఈడీ డే టైం రన్నింగ్ లైట్స్ ఉంటాయి. ప్రస్తుత ఈవీ6 కారులో కంటే తక్కువ కెపాసిటీ గల ఎల్‌ఈడీ హెడ్ లైట్ ఉంటుంది. బంపర్, గ్రిల్లె డిజైన్‌లోనూ మార్పులు ఉంటాయని తెలుస్తున్నది. రీఫ్రెష్డ్ డిజైన్‌తోపాటు కనెక్టెడ్ ఎల్‌ఈడీ టెయిల్ లైట్స్, ఈచ్ ఎండ్ యారో సిగ్నేచర్, ఫ్రెష్ డిజైన్‌తో రేర్‌లో బంపర్, రీ డిజైన్డ్ అల్లాయ్ వీల్స్ వస్తున్నాయి. రీడిజైన్డ్ స్టీరింగ్ వీల్, న్యూ ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, మరిన్ని సేఫ్టీ, కంఫర్ట్ ఫీచర్లు ఉంటాయి. ఇంకా కియా ఈవీ6 ఫేస్‌లిఫ్ట్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ కారులో ఇంతకుముందు హ్యుండాయ్ ఐయానిక్ 5లో వినియోగించిన 84కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ వాడతారని తెలుస్తుంది. సింగిల్ చార్జింగ్‌తో 700కి.మీ పై చిలుకు దూరం ప్రయాణించే కెపాసిటీ గల జీటీ లైన్, జీటీ లైన్ ఏడబ్ల్యూడీ




వేరియంట్లను భారత్ మార్కెట్లో విక్రయిస్తుంది.కియా ఈవీ6 ఎలక్ట్రిక్ ఎస్ యూవీ కారు ధర రూ.60.95 లక్షలతో ప్రారంభమై, టాప్ హై ఎండ్ వర్షన్ కారు ధర రూ.65.95 లక్షలు పలుకుతుంది. కియా ఇండియా నుంచి వస్తున్న తొలి డెడికేటెడ్ ఈవీ మోడల్ 'ఈవీ6 ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ' మొదటిది. ఈ-జీఎంపీ ప్లాట్ ఫామ్ బేస్డ్?గా ఈ కారు రూపుదిద్దుకున్నది.



## అక్క పాత్రకు అంత రెమ్యునరేషనా?

ఇటీవల కాలంలో అగ్రహీరోయిన్ నయనతార హీరోల సరసన కథానాయికగా నటించే చిత్రాల కంటే హీరోయిన్ ప్రాధాన్యత ఉన్న చిత్రాల్లో నటించేందుకు అధిక ఆసక్తి చూపుతోంది. అదేసమయంలో అగ్రహీరోలతో మాత్రం ఒకటి రెండు చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమెకు అక్కపాత్రలు కూడా ఉన్నాయి. ఈ పాత్రల్లో నటించేందుకు ఆమె అంగీకరిస్తున్నప్పటికీ రెమ్యునరేషన్ విషయంలో మాత్రం ఏమాత్రం వెనక్కి తగ్గడం లేదు. నయనతార ప్రధాన పాత్రలో నటించిన 'మన్నాంగట్టి సిన్స్ 1960' అనే చిత్రం షూటింగ్ ఇటీవలే పూర్తి చేసుకుంది. ఈ సినిమా తర్వాత నవీన్ పాలితో కలిసి 'డియర్ స్టూడెంట్స్' అనే చిత్రంలో నటిస్తున్నారు. అలాగే, ఓ కన్నడ మూవీలో కూడా ఆమె నటిస్తున్నారు. ఇందులో అక్క పాత్రను ఆమె పోషిస్తున్నారు. అయినప్పటికీ తన రెమ్యునరేషన్ తగ్గించుకునేందుకు ససేమిరా అన్నారట. పైగా తాను తీసుకునే పారితోషికం కంటే అధికంగానే రెమ్యునరేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారట. నయనతారకు ప్రస్తుతం ఉన్న ఇమేజ్‌ని దృష్టిలో పెట్టుకుని ఆమె అడిగినంత రెమ్యూనరేషన్ ఇవ్వడానికి మేకర్స్ ఓకే చెప్పారనేలా టాక్ వినబడుతోంది. దీంతో కోలీవుడ్ మొత్తం.. అక్క పాత్రకి అంత రెమ్యూనరేషనా? అనేలా మాట్లాడుకుంటుండటం విశేషం. కాగా.. 'మన్నాంగట్టి సిన్స్ 1960' చిత్రంలో యోగిబాబు, దేవదర్శిని సుకుమారన్ వంటి వారు ఇతర పాత్రలలో నటిస్తుండగా.. 'డియర్ స్టూడెంట్స్'లో నవీన్ పాలి మాస్ పాత్రలో కనిపించనున్నారు.

## నేను కూడా మనిషినే..



బాలనటిగా పలు మలయాళ, తమిళ సినిమాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు అనిఖా సురేంద్రన్. 'బుట్ట బొమ్మ' చిత్రంతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైంది. సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం అంతగా ఆకట్టుకోకపోవడంతో ఈ సినిమా వల్ల హీరోయిన్ గా ఆమెకు అంతగా ఉపయోగపడలేదు. అయితే ఆమె తమిళ, మలయాళంలో మాత్రం ఎదో ఒక సినిమా చేస్తూ ఆసక్తికరంగా వార్తల్లో నిలుస్తోంది. అజిత్ నటించిన 'ఎన్నై అరిందాల్', విశ్వాసం వంటి తమిళ చిత్రాలలో బాలనటి పాత్రలో అనిఖా మంచి పేరు సంపాదించుకుంది. 'నాన్ రౌడీ థాన్', 'మృధన్' వంటి చిత్రాల్లో కూడా ఆమె నటించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె సోషల్ మీడియాలో తనకు వస్తున్న బ్యాడ్ కామెంట్స్ గురించి స్పందించింది. "చిత్రసీమలో ఇలాంటి విమర్శలు నటీమణులు పెద్ద ఎత్తున ఎదుర్కొంటున్నారు. ఆకర్షణీయంగా దుస్తులు ధరించడం నా వ్యక్తిగత విషయం. నా స్టైలింగ్ నా ఇష్టం. విమర్శించారని... నా ఇష్టాన్ని పక్కన పెట్టలేను. ఈ విమర్శలు వస్తాయి.. పోతాయి. ఇవన్నీ జీవితంలో ఒక భాగం మాత్రమే. కామెంట్ చేయాలనే ఉద్దేశం ఉన్నవారు చీర కట్టుకున్నా కామెంట్స్ చేస్తారు. అయితే నా దుస్తుల విషయంలో కొందరు చేసే కామెంట్లు నన్ను చాలా ప్రభావితం చేస్తాయి. నేను కూడా మనిషినే. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే తట్టుకోవడం కష్టంగా ఉంటుంది" అని అనిఖా ఎమోషనల్ అయింది.



## అగ్గంటుకుంది సంద్రం.. భగ్గున మండే ఆకశం'

ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'దేవర'. విస్మరణకు గురైన ఓ తీర ప్రాంతం నేపథ్యంలో సాగే కథతో రూపొందుతోన్న చిత్రమిది. అక్కడ ఉండే భయం తెలియని మృగాళ్లకు భయాన్ని పరిచయం చేసే శక్తిమంతమైన పాత్రలో తారక్ కనిపించనున్నారు. ఈ సినిమాకు సంబంధించి వచ్చిన ప్రతి అప్‌డేట్ సినిమాపై ఆసక్తి రేకెత్తిస్తూ, అంచనాలు పెంచుతోంది. సోమవారం తారక్ పుట్టిన రోజు సందర్భంగా చిత్ర బృందం అభిమానులకు ట్రీట్ ఇవ్వనుంది. ఈ చిత్రం నుంచి ఫియర్ సాంగ్‌ను ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం సాయంత్రం విడుదల చేశారు. దీనికి సంబంధించిన ప్రోమో నెట్టింట వైరల్ అయిన సంగతి తెలిసింది. 'ఆ గట్టునుంది సంద్రం, భగ్గున మండే ఆకశం' అంటూ సాగే ఫియర్ సాంగ్ కూడా విపరీతంగా వైరల్ అవుతూ ఇంటర్‌నెట్‌ను షేక్ చేస్తోంది. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోన్న ఈ చిత్రాన్ని రెండు పార్టులుగా తెరకెక్కిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్ మరియు యువసుధ ఆర్ట్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పణలో మిక్కిలినేని సుధాకర్, కొసరాజు హరికృష్ణ నిర్మిస్తున్నారు.

## నన్ను నన్నుగా చూడండి!

జంతు సంరక్షణ కోసం రేణూ దేశాయి విరాళాలు సేకరించిన సంగతి తెలిసిందే. ఆ విషయాన్ని ఆమె సోషల్ మీడియా వేదికగ పలు పోస్టలతో తెలిపింది. అది గమనించిన ఓ నెటిజన్ 'మా పవన్ కల్యాణ్ అన్నయ్యలా గోల్డెన్ హార్ట్' అని రేణు పోస్ట్‌కు కామెంట్ పెట్టాడు. దానికి ఆమె ఇలా రియాక్ట్ అయ్యారు. చేసిన కామెంట్‌పై ఆమె ఇలా రియాక్ట్ అయ్యారు. 'సోషల్ మీడియాలో నేను పెట్టే ప్రతీ పోస్ట్‌పై స్పందిస్తూ ఎప్పుడూ నా మాజీ భర్తతో నన్ను పోలుస్తారెందుకు?' అంటూ నటి రేణూదేశాయ్ అసహనం వ్యక్తంచేశారు. పదేళ్ల వయసు నుంచి నేను జంతు సంరక్షణ కోసం నా వంతు సాయం చేస్తున్నా. దానికి నా మాజీ భర్తతో సంబంధం లేదు. జంతువులపై నేను చూపించే ప్రేమ, కేర్ ఆయనకు లేవు. దయచేసి నేను చ్టేస పనుల గురించి పోస్ట్ పెడితే.. ఆయన ప్రస్తావన తీసుకొస్తూ కామెంట్ చేయకండి" అని మండిపడుతూ పోస్ట్ పెట్టింది. తర్వాత మరో పోస్ట్ చేసింది రేణూ. "ఈ మాటలు బాధతో అన్నవే గానీ కోపంతో కాదని రెండో పోస్ట్ ద్వారా తెలిపారు. వ్యక్తిగతంగా తన మాజీ భర్తతో ఎలాంటి సమస్య లేదని, తనను తానుగా చూడాలంటూ కామెంట్స్ చేసే వారిని కోరారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038